


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1






సంపుటి :14 సంచిక :07 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ :మహేష్ యాదవ్ 06-01-2026 పేజీలు :12 వెల :03/-


## ఒక్క రైలు టికెట్‌తో దేశమంతా జర్నీ.. ఎలానో తెలుసా?




**జనవరి 5: పల్లె వెలుగు**

ప్రతిరోజూ లక్షలాది మంది రైళ్లల్లో ప్రయాణిస్తుంటారు. కానీ చాలా మందికి ఇండియన్ రైల్వే అందించే అనేక సౌకర్యాల గురించి తెలియదు. అలాంటి వాటిల్లో 'సర్క్యులర్ జర్నీ టికెట్' ఒకటి. విహారయాత్రలు, తీర్థయాత్రలు చేయాలనుకునే వారికి ఈ టికెట్ ఎంతో ఉపయోగపడుతుంది. ఒక్క రైలు టికెట్‌తో దేశమంతా జర్నీ.. ఎలానో దేశంలో ప్రతిరోజూ లక్షలాది మంది రైళ్లల్లో ప్రయాణిస్తుంటారు. కానీ ఇండియన్ రైల్వే అందించే అనేక రైల్వే సౌకర్యాల గురించి చాలా మంది ప్రయాణికులకు తెలియదు. అలాంటి వాటిల్లో 'సర్క్యులర్ జర్నీ టికెట్' ఒకటి. విహారయాత్రలు, తీర్థయాత్రలు చేయాలనుకునే వారికి ఈ టికెట్ ఎంతో ఉపయోగపడుతుంది. దీని గురించి పెద్దగా తెలియకపోవడంతో చాలా తక్కువ మంది మాత్రమే ఉపయోగిస్తున్నారు. మరి.. ఈ 'సర్క్యులర్ జర్నీ టికెట్' అంటే ఏమిటి.. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిసర్క్యులర్ జర్నీ టికెట్ఒక స్టేషన్‌లో ప్రయాణం ప్రారంభమై తిరిగి అదే స్టేషన్ దిగడంతో ముగిసే ప్రయాణాలకు సర్క్యులర్ జర్నీ టికెట్ జారీ చేయబడుతుంది. ఈ టికెట్ యాత్రికులు, పర్యాటక బృందాలు లేదా ఒకేసారి అనేక నగరాలను చూడాలనుకునే వ్యక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్రయాణ టికెట్‌తో మీరు 8 నగరాలు, స్టేషన్లలో ఎక్కవచ్చు, దిగవచ్చు. అలానే మీరు అనేక రైళ్లలో ప్రయాణించవచ్చు. అందుకే ఈ టికెట్ యాత్రికులు, టూర్ ప్లానర్లకు చాలా ఉపయోగకరంగా పరిగణించ బడుతుంది.

## సాహితీ ఇన్‌ఫ్రా స్కామ్ రూ. 3000 కోట్లుగా తేల్చిన సీసీఎస్ పోలీసులు




**జనవరి 5: పల్లె వెలుగు**

రియల్ ఎస్టేట్ పేరిట భారీ మోసానికి పాల్పడ్డ సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు నాలుగేళ్ల విచారణ అనంతరం మొత్తం రూ.3000 కోట్ల స్కామ్‌గా దీన్ని తేల్చారు.'ఫ్రీ లాంచ్ ఆఫర్' పేరుతో అతి తక్కువ ధరకు ప్లాట్లు, ఫ్లాట్లు ఇస్తామంటూ వేలాది మంది కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేశారు సాహితీ యాజమాన్యం. ఈ కేసులో మొత్తం 64 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా అమీన్‌పూర్‌లోని శర్వాణి ఎలైట్ ప్రాజెక్ట్‌కు సంబంధించి 17 కేసులు ఉన్నాయి. ఈ 17 కేసుల్లో రూ.500కోట్లకు పైగా వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.ఛానల్ ఫాలో అవ్వండికంపెనీ యాజమాన్యంలోని సాహితీ లక్ష్మీనారాయణ వసూలు చేసిన డబ్బులను సొంత ప్రయోజనాలకు ఉపయోగించారని ఆరోపణలు ఉన్నాయి. మొత్తం 13 మంది నిందితులపై అభియోగాలు నమోదు చేసిన జజూ టీమ్.. పలు కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.ఈ స్కామ్ వల్ల వేలాది మంది మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయి. బాధితులు గతంలో ధర్నాలు, నిరసనలు చేశారు. పోలీసుల విచారణ కొనసాగుతోంది. మిగతా కేసుల్లోనూ త్వరలో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని అధికారులు తెలిపారు.

## రైతుల కళ్లల్లో.. పండుగ వెలుగు



**జనవరి 5: పల్లె వెలుగు**

అన్నదాతకు ముందే సంక్రాంతి పండుగ వచ్చేసింది. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడమే కాకుండా ఎన్నడూ లేని విధంగా ధాన్యం సొమ్ములను 24 గంటల్లోగా చెల్లించడం అన్నదాత కళ్లల్లో ఆనందాన్ని నింపాయి. 3.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణరైతుల ఖాతాల్లో రూ.886 కోట్లు జమ24 గంటల్లోగానే చెల్లిస్తున్న వైనంవైసీపీ ప్రభుత్వంల ధాన్యం సొమ్ములకు అష్టకష్టాలుతుది దశకు చేరుకున్న ధాన్యం సేకరణఏలూరుసిటీ, అన్నదాతకు ముందే సంక్రాంతి పండుగ వచ్చేసింది. ఖరీఫ్ూధాన్యం కొనుగోళ్లలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడమే కాకుండా ఎన్నడూ లేని విధంగా ధాన్యం సొమ్ములను 24 గంటల్లోగా చెల్లించడం అన్నదాత కళ్లల్లో ఆనందాన్ని నింపాయి. సంక్రాంతి పండుగకు ముందే కుటుంబాలు పెద్ద పండుగను ఘనంగా జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నాయి.సంక్రాంతి పండుగ కు ముందుగానే ఖరీఫ్ూధాన్యం సొమ్ములు జిల్లా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కావడంతో రైతు కుటుంబాల్లో పండగ సందడి ముందుగానే కన్పిస్తోంది.

## కోర్టుతో ఘర్షణ పడాలని చూస్తున్నారా?: హైకోర్టు సూటి ప్రశ్న




**జనవరి 5: పల్లె వెలుగు**

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పార్ట్ టైమ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా పనిచేస్తున్న తమను అర్ధాంతరంగా తొలగించడాన్ని సవాల్ చేస్తూ బాధితులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వారిని కొనసాగించాలని సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఆదేశాలను.. 2024 జనవరిలో ధర్మాసనం ముందు అధికారులు అప్పీల్ చేశారు.ూ్రా ఎఅస్త్రష్ట జశీబతీ: కోర్టుతో ఘర్షణ పడాలని చూస్తున్నారా?: హైకోర్టు సూటి ప్రశ్నఅమరావతి, జనవరి 05: విద్యాశాఖలోని ఉన్నతాధికారుల వ్యవహారశైలిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీరియస్ అయింది. కోర్టు ఉత్తర్వులంటే విద్యాశాఖ అధికారులకు కనీస మర్యాద లేకుండా పోయిందంటూ కాస్తా ఘాటుగా వ్యాఖ్యానించింది. పవర్ ఫుల్ వ్యక్తుల కింద పనిచేస్తునందున ఎవరు ఏమి చేయలేరనే భావనతో ఉన్నట్లు ఉన్నారని ఉన్నతాధికారుల తీరుపై హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు.. కోర్టుతో ఘర్షణ పడాలని ఆశిస్తున్నారా? అంటూ నిలదీసింది. ఆలోచన అదే అయితే.. ఎలా డీల్ చేయాలో తమకు తెలుసునంటూ హైకోర్టు స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో తదుపరి విచారణ నాటికి కోర్టుకు హాజరు కావాలంటూ ఐఏఎస్ అధికారి బి. శ్రీనివాసరావును ఆదేశించింది. సదరు ఐఏఎస్ అధికారికి సోమవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌పై కోర్టు ధిక్కరణ కేసును సుమోటోగా తీసుకుంది.

## భారత్‌పై ట్రంప్ ఆగ్రహం సుంకాలు విధిస్తామంటూ హెచ్చరిక




**జనవరి 5: పల్లె వెలుగు**

ట్రంప్ ఇప్పటికే భారత్‌నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న చాలా వస్తువులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. భారత వ్యాపారాన్ని దెబ్బ తీసేలా దారుణంగా వ్యవహరిస్తున్నారు. మరోసారి భారత్, రష్యా వాణిజ్య ఒప్పందాలపై ఆయన ఫైర్ అయ్యారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. రష్యాతో భారత్ స్నేహంగా ఉండటాన్ని.. మరీ ముఖ్యంగా చమురు దిగుమతి చేసుకోవటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలాగైనా రష్యా నుంచి భారత్‌ను దూరం చేయాలని భావిస్తున్నారు. అధిక సుంకాలు విధిస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే భారత్‌నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న చాలా వస్తువులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. భారత వ్యాపారాన్ని దెబ్బ తీసేలా దారుణంగా వ్యవహరిస్తున్నారు. మరోసారి భారత్, రష్యా వాణిజ్య ఒప్పందాలపై ఆయన ఫైర్ అయ్యారు.

## ఢిల్లీ గాలిలో మందులకు లొంగని బ్యాక్టీరియా



**జనవరి 5: పల్లె వెలుగు**

అసలే విపరీతమైన వాయుకాలుష్యంతో కునారిల్లుతున్న దేశ రాజధాని ఢిల్లీ వాతావారణంలో.. శక్తిమంతమైన యాంటీబయాటిక్ మందులకు సైతం లొంగని సూపర్ బగ్స్ వ్యాపిస్తున్నాయని జేఎన్‌యూకు చెందిన స్కూల్.అన్నిచోట్లా స్టాఫిలోకోక్కై బ్యాక్టీరియాజేఎన్‌యూ అధ్యయనంలో వెల్లడిన్యూఢిల్లీ, జనవరి 5: అసలే విపరీతమైన వాయుకాలుష్యంతో కునారిల్లుతున్న దేశ రాజధాని ఢిల్లీ వాతావారణంలో.. శక్తిమంతమైన యాంటీబయాటిక్ మందులకు సైతం లొంగని సూపర్ బగ్స్ వ్యాపిస్తున్నాయని జేఎన్‌యూకు చెందిన స్కూల్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ పరిశోధకుల అధ్యయనంలో తేలింది. బయటి వాతావరణంలోనే కాదు.. ఇళ్లల్లో ఉండే గాలిలో కూడా మందులకు లొంగని 'స్టాఫిలోలోకోక్కై' అనే బ్యాక్టీరియా వారు పేర్కొన్నారు. వారు సేకరించిన 100 నమూనాలకుగాను 73 నమూనాల్లో బ్యాక్టీరియా సింగిల్ డ్రగ్ రెసిస్టెంట్ (అంటే ఒకరకం యాంటీబయాటిక్ ఔషధానికి లొంగనివి) కాగా.. 36 నమూనాల్లో మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ (అంటే పలు రకాల యాంటీబయాటిక్స్‌కు నిరోధకత సంతరించుకున్న) బ్యాక్టీరియా ఉన్నట్టు ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన మాధురీ సింగ్ తెలిపారు.

(క్రీడావిభాగం)

## అఫీషియల్ బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం




**జనవరి 5: పల్లె వెలుగు**

బంగ్లాలో హిందువులపై దాడుల నేపథ్యంలో ఆ జట్టు ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్‌లో ఆడించొద్దంటూ డిమాండ్లు వినిపించిన సంగతి తెలిసిందే. దీంతో బీసీసీఐ వెంటనే అతడిని జట్టులోంచి రిలీజ్ చేయాలంటూ కేకేఆర్‌ను ఆదేశించింది పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం విధిస్తూ అక్కడి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో బీసీసీఐ వెంటనే అతడిని జట్టులోంచి రిలీజ్ చేయాలంటూ కేకేఆర్‌ను ఆదేశించింది. ఈ పరిణామం తర్వాత బంగ్లాదేశ్ ప్రభుత్వం, బంగ్లా క్రికెట్ బోర్డు తీవ్రంగా స్పందించాయి. రానున్న టీ20 ప్రపంచ కప్ 2026లో తమ జట్టు భారత్‌లో ఆడబోదని.. వేదికలు మార్చాలంటూ ఐసీసీకి లేఖ రాసింది.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిఈ క్రమంలో ఐపీఎల్(2026) '2026 మార్చి 26 నుంచి జరగనున్న ఐపీఎల్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి బంగ్లాదేశ్ స్టార్ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను మినహాయించడంపై బీసీసీఐ నుంచి ఒక ఆదేశం వెలువడిందని సమాచారం అందుతోంది. భారత క్రికెట్ బోర్డు అటువంటి నిర్ణయం తీసుకోవడానికి ఎటువంటి హేతుబద్ధమైన కారణం తెలియదు. అటువంటి నిర్ణయం బంగ్లాదేశ్ ప్రజలను బాధించింది. ఈ పరిస్థితుల్లో.. తదుపరి నోటీసు వచ్చేవరకు ఐపీఎల్ ప్రసారాలను నిలిపివేయాలి' అని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆ ఆదేశాల్లో పేర్కొంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 06-01-2026

# అధికారులు సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలందించండి

–జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

దేశ రక్షణలో తమ ప్రాణాలను అంకితం చేసిన సైనిక కుటుంబాలు, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి అధికారులు విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిలుపునిచ్చారు.జిల్లా పంచాయతీ అధికారి, ఇద్దరు డివిజనల్ పంచాయతీ అధికారులు, 25 మంది డిప్యూటీ ఎంపీడీవోలు రూ. 60 వేలు సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధి కోసం విరాళం అందించారు.. ఇందుకు సంబంధించిన చెక్ ను సోమవారం సునయన ఆడిటోరియంలో జిల్లా పంచాయతీ అధికారి జి. భాస్కర్ జిల్లా కలెక్టర్ కు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...దేశ సరిహద్దులను కాపాడుతూ నిరంతరం సేవలందిస్తున్న సాయుధ దళాల సిబ్బంది, వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలు, మాజీ సైనికుల సంక్షేమానికి ఫ్లాగ్ డే నిధి అందించడం మన బాధ్యతగా భావించాలని, అన్ని శాఖల అధికారులు విరాళాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను కలిసిన నూతన ఎస్ఈ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరపాలక సంస్థకు ఇటీవలే నూతన సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా నియమితులైన జె.రమణ మూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ పి.విశ్వనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# పీజీ ఆర్ ఎస్ అర్జీలను నాణ్యతతో, గడువులోపు పరిష్కరించాలి

–జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని సూచించారు. రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో అర్జీలను నాణ్యంగా పరిష్కరించేందుకు చేపడుతున్న ఆడిట్ ప్రక్రియ పెండింగ్ ఉన్న శాఖలు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్ టు వ్యూ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలని, అర్జీదారులతో మాట్లాడి, సమస్యను నాణ్యత తో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల తక్షణ పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ ల ఏర్పాటు జిల్లా

–కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యల తక్షణ పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం పీజీ ఆర్ ఎస్ లో భాగంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ కు సంబంధించిన తొమ్మిది కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యల ఫిర్యాదులు స్వీకరిస్తున్న తీరు, రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పీజీఆర్ ఎస్ లో భాగంగా రెవెన్యూ క్లినిక్ కు సంబంధించిరిసెప్షన్, రిజిస్ట్రేషన్, ఆర్ఓఆర్ అప్పీళ్లు, ల్యాండ్ ఎన్క్రోచ్మెంట్స్, ఇనాం ల్యాండ్స్,ఇళ్ళ స్థలాలు, సర్వే, రీసర్వే సమస్యలు ఎండోమెంట్, వక్ఫ్ బోర్డ్ ల్యాండ్ సమస్యలు, 22ఏ, చుక్కల భూముల వెరిఫికేషన్కు డివిజన్ వారీగా టీంలతో 9 కౌంటర్లు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల పర్యవేక్షణలో కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఇతర సిబ్బందిని నియమించి రెవెన్యూ క్లినిక్ కు వచ్చే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని పరిశీలించి, నిబంధనల ప్రకారం నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 5 :**

గ్రామాలలో సమస్యలు ఏర్పడినప్పుడు ఘర్షణ పడవద్దని ఎస్ఐ జగన్ మోహన్ గ్రామస్తులకు సూచించారు. సమస్యలను తమ దృష్టికి తెచ్చినప్పుడు పరిష్కార మార్గాలకు దారి చూపుతామని ఎస్ఐ పేర్కొన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్దదేవలాపురం గ్రామంలో కొత్తగా కనుగూ ళి కమిటీ ఏర్పాటు చేసే విషయంలో గ్రామంలో ఒక సమావేశాన్ని పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామంలో గత నాలుగు సంవత్సరాలు కాలం నుండి పనిచేస్తున్న కనుగూలి కమిటీ స్థానంలో కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీలకతీతంగా కొంతమంది యువకులు కమిటీలు ఉంటామని స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభ పరిణామం అని ఎస్ఐ పేర్కొన్నారు . కనుగూలి ఏర్పాటు విషయంలో గతంలో బస్తాకు ఐదు రూపాయలు వసూలు చేస్తూ ఉండేవారని, ప్రస్తుతం బస్తాకు పది రూపాయలు చొప్పున వసూలు చేయాలని నూతన కమిటీ నిర్ణయం తీసుకుంది. కమిటీ ద్వారా వచ్చిన కనుగూ లి సొమ్ముతో పంట పొలాల్లోని ఆయకట్టు రోడ్ల మరమ్మతులకు కావలి వర్కర్లకు వినియోగించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వివిధ మోసాలను గురించి సమావేశంలో ప్రజలకు వివరించారు.



రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే అనర్థాలను గురించి ప్రజలకు తెలియజేశారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.

# బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తాం: కర్నూలు జిల్లా ఇన్-ఛార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





**–ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు పోటెత్తిన అర్జీలుఒకే రోజు 84 ఫిర్యాదుల స్వీకరణత్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజల సమస్యలను విచారించి చట్టపరంగా త్వరితగతిన న్యాయం చేస్తామని కర్నూలు డిఐజి, జిల్లా ఇన్-ఛార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ భరోసా ఇచ్చారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (ాబఎశ్రీఅఎ +తీఅవఝఅఎవ =వంతీవంయిశ్రీ ాఎర్వఎ) కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా బాధితులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ రోజు జరిగిన కార్యక్రమంలో మొత్తం 84 ఫిర్యాదులు నమోదయ్యాయి. అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ జరిపి పరిష్కరించాలని క్షేత్రస్థాయి పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.ప్రధాన ఫిర్యాదులు కొన్ని:ఉద్యోగాల పేరుతో భారీ మోసం: రెవెన్యూ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఇన్ ఫ్రా ప్రాజెక్టుల్లో భూములు ఇప్పిస్తామని నమ్మించి సల్కాపురం ప్రవీణ్ కుశల్ అనే వ్యక్తి తన వద్ద రూ. 52 లక్షలు వసూలు చేసి మోసం చేశాడని గీతా నగర్‌కు చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు.ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసం: హ్యూజ్ ఆన్ లైన్ ప్రమోషన్ వీడియోల పేరుతో పెట్టుబడి పెట్టిస్తే భారీ లాభాలు వస్తాయని నమ్మించి, తన వద్ద రూ. 3 లక్షలు కాజేశారని కృష్ణానగర్‌కు చెందిన ప్రభుదాస్ ఆవేదన వ్యక్తం చేశారు.నమ్మించి నట్టేట ముంచాడు: ధ్యానం నిమిత్తం పరిచయమైన సతీష్ రెడ్డి అనే వ్యక్తి, టెక్నాలజీ సాకుతో క్రెడిట్ కార్డు, పర్సనల్ లోన్ ద్వారా దాదాపు రూ. 10 లక్షలు డ్రా చేసుకుని ఉడాయించాడని గణేష్ నగర్‌కు చెందిన వినీత్ కుమార్ ఫిర్యాదు చేశారు.పంట చోరీ: పసుపుల గ్రామానికి చెందిన రమణ అనే రైతు తాను కష్టపడి పండించిన 8 క్వింటాళ్ల కంది పంటను గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే కోసుకెళ్లారని ఫిర్యాదు చేశారు.భూ వివాదం: స్థలం రిజిస్ట్రేషన్ విషయంలో తనను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉల్చాల గ్రామానికి చెందిన చిన్న నాగరాజు విన్నవించారు.

# పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలి నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సంబంధిత సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన బళ్ళారి చౌరస్తా పరిసర ప్రాంతాల్లో పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతిరోజు మధ్యాహ్నం తరువాత పూడికతీత పనులు పూర్తిగా జరిగేలా చూడాలని, వారానికి కనీసం ఒక్కసారి ప్రతి వీధిలో పూడికలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులపై లేదా డ్రైనేజీ కాలువల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి హెచ్చరించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లు అనిల్, దామోదర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# వన్ స్టాప్ సెంటర్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి

-వన్ స్టాప్ సెంటర్ సఖి కేంద్రం వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

మిషన్ శక్తి పథకం కింద వన్ స్టాప్ సెంటర్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం ఆవరణంలో మిషన్ శక్తి పథకం కింద జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్ స్టాప్ సెంటర్ (సఖి కేంద్రం) కు సంబంధించిన వాహనాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న హింస, వేధింపులు, కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులకు తక్షణ సహాయం, రక్షణ, అవసరమైన సేవలు అందించడంలో ఈ వాహనం కీలక పాత్ర పోషించాలన్నారు. మహిళా భద్రత, బాలల హక్కులు, గృహ హింస నివారణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ వాహనాన్ని వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. బాధితులకు న్యాయం, భద్రత,గౌరవం కల్పించడమే వన్ స్టాప్ సెంటర్ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి పి. విజయ, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ శ్రీమతి పి. మేరీ స్వర్ణలత, సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్ర సరస్వత పరిషత్ అవార్డు సత్కారం




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

తెలుగు భాష, సాహిత్య పరిరక్షణకు చేసిన సేవలకు గుర్తింపుగా కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడుకు ఆంధ్ర సరస్వత పరిషత్ అవార్డు లభించింది. ఆంధ్ర సరస్వత పరిషత్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు2026లో భాగంగా ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి మేనేజర్‌కు అవార్డును ప్రదానం చేశారు. తెలుగు భాష అభివృద్ధి, సాంస్కృతిక విలువల పరిరక్షణ, సాహిత్య ప్రోత్సాహానికి నిరంతరం కృషి చేసినందుకుగాను ఈ అవార్డును అందజేశామని ఆంధ్ర సరస్వత పరిషత్ ప్రతినిధులు, నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాషపై ఉన్న మక్కువతో నగరపాలక సంస్థ కార్యాలయంలో సంతకాలు, తపాలా నివేదికలు, అధికారిక లేఖలు తదితరాలను మేనేజర్ యన్.చిన్నరాముడు పూర్తిగా తెలుగులోనే రూపొందిస్తారని తెలిపారు. ఇది ఉద్యోగుల్లోనూ, ప్రజల్లోనూ మాతృభాష పట్ల అవగాహనను పెంపొందిస్తోందని పేర్కొన్నారు. దీంతో ఆయనకు సహచర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# ప్రతి అర్జీకి స్పష్టమైన పరిష్కారం చూపాలి





-రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 255 అర్జీలు, పిజిఆర్ఎస్ లో 139 దరఖాస్తుల స్వీకరణ.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజల సమస్యలను సీరియస్‌గా పరిగణించి ప్రతి అర్జీకి ఖచ్చితమైన పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుంచి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదేవిధంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సంబంధించి 255 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ వేదిక ద్వారా అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టమైన నిర్ణయాలతో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, అధికారులు మరింత బాధ్యతతో, చొరవతో మరియు వేగవంతంగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. రీ-ఓపెన్ అయిన దరఖాస్తులు, ఎస్ఎల్ఏ గడువు మించిన అర్జీలు, వీఐపీ గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత కాలపరిమితిలోగా వాటిని క్లియర్ చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సమగ్ర కుటుంబ సర్వేను జనవరి నెలాఖరు నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సర్వేకు సంబంధించి సచివాలయ సిబ్బంది నిర్ణీత గడువులో పనులు పూర్తిచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొత్తపల్లి మండలంలో 31, పగిడ్యాల మండలంలో 43, ఆత్మకూరు (అర్బన్)లో 46, ఆత్మకూరు (రూరల్)లో 47, చాగలమర్రి మండలంలో 68, కోవెలకుంట్ల మండలంలో 78, కొలిమిగుండ్ల మండలంలో 15, బేతంచెర్ల మండలంలో కేవలం ఒక సర్వే మాత్రమే పూర్తయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక్కో సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ కనీసం 30 కుటుంబాల సర్వే పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించి, ఆర్డీఓలు, డిఎల్డీఓలు, స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలునంద్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ నారాయణరెడ్డి రుద్రవరం మండలం కొత్తూరు నుంచి గుండెంపాడు వరకు రహదారి సంబంధిత సమస్యపై జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత వివరాలు పరిశీలించి నివేదిక సమర్పించాల్సిందిగా వెంటనే తహశీల్దార్‌ను ఆదేశించారు.ఆత్మకూరు మండలానికి చెందిన రత్నమ్మ తన యావదాస్తిని కుమారులు స్వాధీనం చేసుకొని తన బాగోగులు పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం ప్రకారం తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత కుమారులదేనని వారికి అవగాహన కల్పించి, ఆమె బాగోగులు చూసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆత్మకూరు ఆర్డీఓను ఆదేశించారు.దొర్నిపాడు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన మంగళి నాగేశ్వరరావు తాను వైకల్యంతో బాధపడుతున్నందున వైకల్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన 139 అర్జీదారుల సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# గడువు దాటితే అపరాధ రుసుము బండి

ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 5:



విద్యుత్ వినియోగదారులు నిర్ణయించిన గడువులోగా బిల్లులు చెల్లించకపోతే అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతుందని బండి ఆత్మకూరు విద్యుత్ ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కంబగిరి సోమవారం నాడు పేర్కొన్నారు. మండలంలో దాదాపు 11,650 డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. వీటికి సంబంధించి ప్రతి నెల ఒకటవ తేదీన రీడింగ్ తీయడం జరుగుతుందని ఏఈ పేర్కొన్నారు. రీడింగ్ తీసిన తర్వాత 14వ తేదీలోగా విద్యుత్ బిల్లులను సంబంధిత విద్యుత్ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. 14వ తేదీ దాటిన తర్వాత బిల్లులు చెల్లించితే సర్ చార్జి మరుసటి నెల బిల్లులో జత అవుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి బిల్లులు చెల్లించాలని అన్నారు. 31వ తేదీ లోపల విద్యుత్ బిల్లులు చెల్లించినప్పటికీ వినియోగదారులకు సర్చార్జి భారం పడుతుందని అన్నారు. 31వ తేదీ తర్వాత బిల్లులు చెల్లిస్తే, విద్యుత్ బిల్లుతోపాటు అపరాధ రుసుము కింద వంద రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని ఏఈ తెలిపారు. అపరాధ రుసుముతో పాటు విద్యుత్ బిల్లును కూడా సంబంధిత ఈ సేవ కేంద్రాలలో చెల్లించుకోవచ్చునని అన్నారు. విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినియోగదారులు విద్యుత్తును పొదుపుగా వాడుకుంటే బిల్లులు కూడా తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కంబగిరి వివరించారు.

# జడ్పీ పాఠశాలలకు 500, గిరిజన పాఠశాలలకు 121 ముస్తాబు కిట్ల పంపిణీ.

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పాఠశాల విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నంద్యాల జిల్లాలోని 235 జిల్లా పరిషత్ పాఠశాలలకు 500 ముస్తాబు కిట్లు, గిరిజన ప్రాంతాల పాఠశాలలు మరియు వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 500 ముస్తాబు కిట్లను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డికి కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశుభ్రత అలవాట్లను చిన్న వయసులోనే అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ప్రతి తరగతి గదిలో "ముస్తాబు కార్నర్" ఏర్పాటు చేసి కిట్ లో వున్న అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్, శానిటైజర్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండే విధంగా ఈ కిట్ల వినియోగం జరగాలని, పరిశుభ్రత పాటించే విద్యార్థులను "పరిశుభ్రత నాయకులు"గా నియమించి చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అలవాట్లను పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. అలాగే చేతులు కడుక్కునే సరైన విధానం, గోళ్లు కత్తిరించడం, జుట్టు శుభ్రత, మరుగుదొడ్డి వినియోగం వంటి అంశాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పొందడమే కాకుండా, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పరిశుభ్రతను ఎలా పాటించాలన్న విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించే విధంగా అవగాహన కల్పించబడుతోందన్నారు.అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లోని వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లను అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డోన్, బేతంచెర్ల మున్సిపల్ కమిషనర్ల సహకారంతో మరో 50 కిట్లను గురుకుల పాఠశాలలకు అందజేస్తున్నామన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ నుంచి 150 కిట్లు, వ్యవసాయ శాఖ నుంచి 30 కిట్లు సేకరించి బీసీ, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పరిశుభ్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ముస్తాబు" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, నూతన సంవత్సర సందర్భంగా పూల బొకేల స్థానంలో ముస్తాబు కిట్లను అందజేయాలని జిల్లా అధికారులకు సూచించగా, ఆ మేరకు అధికారులు స్పందించి ముస్తాబు కిట్లు అందజేయడాన్ని కలెక్టర్ అభినందించారు.

# అనారోగ్యంతో ఉన్న ప్లంబర్కు ఆర్థిక సాయం



నంద్యాల జనవరి 05 (పల్లె వెలుగు ):

నంద్యాల నబి నగర్ ఆర్చి దగ్గర నంద్యాల ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు ఎస్ జలీల్ భాషా అనారోగ్యంతో ఉన్న కారణంగా ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు ఐక్యమతంగా ఏర్పడి ఎస్ జలీల్ భాషా కు 33000 వేలు ఆర్థిక సాయం చేయడం జరిగినది. ఈ సందర్భంగా తమ్ముడు అసోసియేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అందరూ ఐక్యమత్యం గా ఉండి ఇలా సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నబి నగర్ కరీముల్లా జెయింట్ కార్యదర్శి ఫారుక్ నగర్ కరిముల్లా ట్రెజరర్ వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు ఆమన్ సయ్యద్ అంజద్ ఖాన్ ఎస్ మహబూబ్ బాషా రషీద్ భాష సద్దాం రవి మస్తాన్ పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 06-01-2026

# డిమాండ్ల సాధనకై సహకార సంఘ ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష.



**లశిరివెళ్ల :(పల్లె వెలుగు)**
సిరివెళ్ల మండల కేంద్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ శిరివెళ్ల బ్రాంచ్ ఎదురుగా సహకార సంఘం సీఈవోలు సిబ్బంది ఉద్యోగులు సోమవారం రిలే నిరాహార దీక్షలు చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈవోలు యూనియన్ నేత కానాల దస్తగిరి ఆధ్వర్యంలో రుద్రవరం శిరివెళ్ల పెద్దకంబలూరు యాల్లూరు బోయిలకుంట్ల గోస్పాడు తదితర గ్రామాలలో ఉన్నటువంటి సీఈవోలు సహకార సంఘ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ రేణుక అసిస్టెంట్ మేనేజర్లు సుబ్బరాయుడు షేక్షావలి ప్రియలతలకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో యూనియన్ నేత కానాల దస్తగిరి మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం న్యాయబద్ధమైన పోరాటాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యల పరిష్కారానికి పలు ఆందోళన కార్యక్రమాల ద్వారా కృషి చేస్తామని తెలిపారు. సీఈఓ లు మహబూబ్ భేగ్ అత్తర్ హుస్సేన్ భాస్కర్ జనార్ధన్ అన్వర్ భాష మరియు సహకార సిబ్బంది పాల్గొన్నారు.

# ఓంకార క్షేత్రంలో 7న వేలం పాటలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 5 :**



బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రంలో ఈనెల ఏడవ తేదీన వేలం పాటలను నిర్వహించినున్నట్లు ఆలయ నిర్మాణ అధికారి ఏ నాగప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ సమీపంలో టెంకాయలు శీతల పానీయాలు అమ్ముకునే హక్కు కొరకై వేలంపాటలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వేలం పాటలు హిందూ దేవాదాయ శాఖ, ధర్మాదాయ శాఖ30/87 చట్టం మేరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొన్నవారు పదివేల రూపాయలను ధరావత్తుగా చెల్లించి పాల్గొనాలని సూచించారు. వేలం పాటను పూర్తీ అయిన వెంటనే హెచ్చుపాటా దారుడికి డిపాజిట్ ను వెంటనే చెల్లిస్తామని అన్నారు. గతంలో దేవాదాయ శాఖకు బకాయి పడినవారు వేలంపాటలో పాల్గొనేందుకు అనర్హులని పేర్కొన్నారు. ఫిబ్రవరి నెల 11 నుండి 2027 మహాశివరాత్రి ప్రారంభం ఐదు రోజుల ముందే దేవాదాయ శాఖ అనుమతులకు లోబడి వేలం మంజూరు ఉంటుందని అన్నారు. వేలంపాట పూర్తి అయిన వెంటనే పాట హె చ్చుదారుడు సొమ్మును వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో పా టాదారుడు చెల్లించిన డిపాజిట్ మొత్తాన్ని అపరాధ రుసుము కింద జమ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ షరతులకు లోబడి వేలంపాటల్లో పాల్గొనాలని కార్యనిర్వాహణాధికారి నాగప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గ శ్రీనివాసరెడ్డి.

**రుద్రవరం.పల్లె వెలుగు :**



రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా శ్రీనివాసరెడ్డి నేడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ముర్తు జావలి పదోన్నతిపై రుద్రవరం రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన స్థానంలో ఆలమూరు సెక్షన్ ఆఫీసర్ మత్తర్ భాష ఇన్చార్జి డిప్యూటీ రేంజర్ గా ఉంటున్నారు. ఫారెస్ట్ ఉన్నతాధికారులు నూతల సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డికి పదోన్నతి కల్పించి అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో శ్రీనివాసరెడ్డి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను అడ్డుకోవడం ఘోరమైన రైతాంగ ద్రోహం

## -ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తీవ్ర విమర్శలు



**పోరుమామిళ్ల జనవరి 5 ( పల్లె వెలుగు)**
బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్లలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ, రాయలసీమ రైతుల సంక్షేమం మరియు రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసమే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రారంభించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కావాలని అడ్డుకుని నిలిపివేయడం చంద్రబాబు నాయుడు చేసిన ఘోరమైన రైతాంగ ద్రోహమని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చేతులు కలిపి రహస్య ఒప్పందం చేసుకుని రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని, ఇది కరువు నేలపై రాసిన మరణశాసనంతో సమానమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి తన స్వార్థ రాజకీయాల కోసం సొంత రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడం దేశ చరిత్రలో ఎక్కడా చూడని దుర్మార్గమని విమర్శించారు. చంద్రబాబు పాలన వల్లే రాష్ట్రం అల్మట్టి రూపంలో శాపాన్ని ఎదుర్కొందని, అలాగే కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టును కమీషన్ల కోసం తన చేతుల్లోకి తీసుకుని ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టిన చరిత్ర కూడా ఆయనదేనని గుర్తుచేశారు. శ్రీశైలం నుంచి రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు పూర్తి స్థాయిలో నీళ్లు అందాలంటే ప్రాజెక్టు నీటిమట్టం 875 అడుగులు ఉండాలని, 840 అడుగులుంటేనే హంద్రీనీవాకు నీరు చేరుతుందని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం 800 అడుగుల నుంచే నీటిని ఎత్తిపోసేందుకు పలు ప్రాజెక్టులు చేపట్టి, డ్యాం నిండకుండానే విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని ఖాళీ చేస్తుండటంతో రాయలసీమకు తాగునీరు, సాగునీటి కొరత తీవ్రమైందన్నారు. ఈ పరిస్థితిని ముందే అంచనా వేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్ర ప్రయోజనాలు, రాయలసీమ హక్కులను కాపాడేందుకు వ్యూహాత్మకంగా, విప్లవాత్మక నిర్ణయం తీసుకుని రూ.3,600 కోట్లతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించి, శ్రీశైలంలో 800 అడుగుల నుంచే రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించేలా పనులను వేగంగా చేపట్టారని చెప్పారు. ఈ పథకం పూర్తయితే గాలేరునగరి, తెలుగు గంగ, కేసీ కెనాల్‌ల ద్వారా రాయలసీమ రైతులకు స్థిరమైన సాగునీరు అంది, ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందన్నారు. అయితే జగన్ గారి పేరు వస్తుందన్న అక్కసుతోనే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చంద్రబాబు కేసులు వేయించి పనులు అడ్డుకున్నారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేయడం తీరని ద్రోహమని మండిపడ్డారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల పనులు పూర్తై, వందల కోట్ల బిల్లులు చెల్లించినప్పటికీ ప్రాజెక్టును ఆపడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, దీనిని తెలంగాణ శాసనసభ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించడం ద్వారా నిజం బయటపడిందన్నారు. రాయలసీమ రైతులకు మేలు చేయలేని చంద్రబాబు, వారి హక్కులను తెలంగాణకు తాకట్టు పెట్టి రాజకీయ స్వార్థానికి పనిచేశారని, ఈ రైతాంగ ద్రోహాన్ని రాయలసీమ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు పత్రిక ప్రకటనలో స్పష్టం చేశారు.

# మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో నంద్యాల అధ్యాపకులు ఎం.ఎం.డి.రఫీ కి ఘన సత్కారం







-అంతర్జాతీయ కవి సమ్మేళనంలో గణిత శాస్త్ర అధ్యాపకులు ఎం. ఎండి. రఫీ గారికి ఘన సత్కారం. ప్రపంచ తెలుగు మహాసభలలో అధ్యాపకులు, రచయిత ఎం.ఎండి రఫీ కి ఘన సన్మానం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరు నగరంలోని శ్రీ సత్య సాయి స్పిరిచ్యువల్లో " ప్రతి మాట తెలుగు మాట " అనే నినాదంతో ప్రారంభిస్తూ మొదట "తెలుగు తల్లి, వెంకటేశ్వర స్వామి" విగ్రహాలకు పూలమాలార్పణ చేసి ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ మరియు అధ్యక్షతన ప్రపంచ జాతీయ కవి సమ్మేళనం నిర్వహించారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష ద్వారా సంస్కృతి, సాంప్రదాయా లకు ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు తెలుగు మాధ్యమంలో బోధన అందించాలని కోరారు. ఆంగ్ల భాష పై ఇష్టం పెంచుకుంటూ తెలుగు భాషకు దూరము కాకూడదన్నారు. ముఖ్య సమన్వయకర్త ముఖ్య సమన్వయకర్త రామచంద్రరాజు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ "అజంతా భాష "అని ప్రేమ ఆప్యాయతలు తెలిపే భాషని మధురమైన భాష అని కొనియాడారు. తెలుగు భాష సోదర భావాలు, బంధుత్వాలు అనురాగాలు పెంచి, శత్రువులను దూరం చేస్తుందన్నారు. తెలుగు భాషకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. కవి సమ్మేళన సమన్వయకర్త కవి, రచయిత కలిమిశ్రీ మాట్లాడుతూ తెలుగు భాష కోసము కృషిచేసిన నన్నయ తిక్కన, ఎర్ర ప్రగడ, పింగళి సూరన , గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు, గుర్రం జాషువా,పొట్టి శ్రీరాములు తెలుగు భాషకు చేసిన సేవలను వివరించారు. ఆ తర్వాత లిఆంధ్రమేవ జయతే లి శ్రీ జాషువా మరియు కరుణశ్రీ " జాతీయ కవి సమ్మేళన ప్రాంగణము వేదిక నందు ప్రపంచ కవి సమ్మేళనము నిర్వహించారు శ్రీమతి రమావతి కవి సమ్మేళన పర్యవేక్షకులుగా, డాక్టర్ ఎస్.ఎస్.కొల్లిరిస్ , కొత్త గూడెం రాజేష్. సమన్వయకర్తలుగా వ్యవహరించారు. నంద్యాల జిల్లా గణిత శాస్త్ర అధ్యాపకులు రచయిత, ఎం.ఎండి.రఫీ గారు "తెలుగు భాషకు జేజేలు- తెలుగు భాష మాధుర్యము " కవిత శీర్షికను చదివి వినిపించి సభను అలరింప చేశారు. అధ్యాపకులు ఎంఎండి రఫీ ని అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పర్యవేక్షకులు రమావతి, ఆవృత నిర్వాహకులు డాక్టర్.కలిమిశ్రీ, సమన్వయకర్తలు కొత్తగూడెం రాజేష్, డాక్టర్ ఎస్. ఎస్. ఆర్. కొల్లురిస్. శాలువా,అభినందన ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ బహుమతితో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ దివి హైగ్రీవాచార్యులు, శ్రీనివాసమూర్తి, డాక్టర్ కిషోర్ కుమార్, అబ్దుల్ సమాద్,ముర్తుజా, రామచంద్ర మూర్తి, బిక్కం రామసుబ్బారెడ్డి, రమణమూర్తి, తెలుగు ఉపాధ్యాయులు బి.వి.ఎస్. ప్రసాద్, ఉత్తమ ఉపాధ్యాయులు ఎ. శ్రీనివాస్ రెడ్డి, ఎ.శేష ఫణి. మహబూబ్ బాషా. కవులు నీలకంఠమాచారి, కొప్పుల ప్రసాద్, సాహితీ ప్రియులు సాహితీవేత్తలు ఎం.ఎండి.రఫీ ని అభినందించారు.

# వీధి దీపాల మరమ్మతులను ఆలస్యం చేయొద్దు

## -నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్లి ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 23 అర్జీలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నగరంలోని ప్రతి వీధి విద్యుత్ కాంతులతో వెలగాలని, వీధి దీపాలు చెడిపోయిన వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా మరమ్మతులు చేపట్టి కొత్త దీపాలు అమర్చే విధంగా చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఇంజనీరింగ్ విభాగంలోని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీధి విద్యుత్ దీపాల కోసం ఇప్పటికే రూ.60 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో త్వరితగతిన కొత్త దీపాలు తెప్పించి, మరమ్మతులకు గురైన వీధి దీపాల స్థానంలో వెంటనే కొత్తవి అమర్చాలని సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజల నుంచి 23 ఫిర్యాదులను స్వీకరించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, కార్యదర్శి నాగరాజు, ఎస్.ఈ జె.రమణ మూర్తి, ఎం.ఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఆర్.ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.వచ్చిన విన్నపాల్లో కొన్ని..లి బుధవారపేట స్మశాన వాటిక వద్ద ముళ్లకంపలను తొలగించాలని, శునకాల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ ఇంచార్జ్ పి.సురేష్, ప్రదీప్ తదితరులు కోరారు.లి 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో తమ ఇళ్ల ఎదుట స్థలం అపరిశుభ్రంగా ఉందని, వెంటనే శుభ్రం చేయాలని సి.హెచ్.బాలచంద్ర విన్నవించారు.లి శకుంతల కళామందిర్ వద్ద వీధి విద్యుత్ దీపాలు వెలగడం లేదని స్థానికులు రవి కుమార్, బాష తదితరులు ఫిర్యాదు చేశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# ముఖ్యమంత్రుల 'ఏకాంత' ఒప్పందాలతో సీమకు తీరని అన్యాయం

-వ్యక్తిగత ఒప్పందాలు కాదు. వెనుకబడిన ప్రాంతాల జీవనాధారం ముఖ్యం.రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రాజెక్టుల బలి.పోతిరెడ్డిపాడు నుంచి 120 టీఎంసీల తరలింపుపై సమగ్ర చర్చ జరగాలి. ఇకనైనా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై రాయలసీమ ప్రజాప్రతినిధులు స్పందించాలి. సీమ ప్రాజెక్టులపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి..బొజ్జా దశరథరామిరెడ్డి

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



తెలంగాణ రాష్ట్రంలో అధికార పోరులో భాగంగా టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం పోటీ పడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను నిలిపివేయించడం అత్యంత దురదృష్టకరమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాజకీయ లబ్ధి పోరాటాల మధ్య రాయలసీమ దిక్కుతోచని స్థితిలోకి నెట్టబడుతోందని ఆయన అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం రాష్ట్ర అసెంబ్లీలో "చంద్రబాబు నాయుడు గారితో ఏకాంత సమావేశంలో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయించాను" అని చేసిన ప్రకటన నేపథ్యంలో సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగతంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ "బేసిన్లు లేవు, బేసజాలు లేవుడ రెండు తెలుగు రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలి" అని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి వివరించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని గుర్తు చేశారు. అదే సమయంలో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తామే నిలిపివేయించామని టీఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగంగా ప్రకటించిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో చేసిన ప్రకటన రాజకీయ ప్రకంపనలకు దారి తీసిందన్నారు. సాగునీటి అంశాలపై రెండు రాష్ట్రాలు చర్చించాలంటే ముందుగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపాలని చెప్పి దాని నిలుపుదల చేయించానని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని అన్నారు.ఈ పరిణామాలను గమనిస్తే, ముఖ్యమంత్రులు పరస్పరం మాట్లాడుకునే అంశాలను వ్యక్తిగత ఒప్పందాల్లా నిర్వహిస్తున్నారన్న భావన కలుగుతోందన్నారు. అయితే వారు చర్చిస్తున్నవి రెండు వెనుకబడిన ప్రాంతాల జీవనాధారాలకు సంబంధించిన అంశాలని వారికి తెలియదని మేము భావించడం లేదన్నారు. ఈ విషయంలో సమాజం ముందు స్పష్టత ఉంచాల్సిన బాధ్యత ఉందని, ముఖ్యంగా రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన వాస్తవమా కాదా అనే విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.పోతిరెడ్డిపాడుబనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ల నిర్మాణంలో అంజయ్య గారు, ఎన్టీ రామారావు , వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. పోతిరెడ్డిపాడుబనకచర్ల కాంప్లెక్స్ ద్వారా రోజుకు నాలుగు టీఎంసీల నీటిని తీసుకొని 30 రోజుల్లో 120 టీఎంసీల నీటిని తెలుగు గంగ, ఎస్సార్బీసీ, గాలేరునగరి, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్, మద్రాస్ త్రాగునీటి అవసరాలకు అందించేలా అప్పటి నాయకులు నిర్మాణాలు చేపట్టారని వివరించారు.అయితే ఈ కాంప్లెక్స్ పూర్తయినప్పటికీ, ఇక్కడి నుంచి పై ప్రాజెక్టుల ద్వారా పొలాలకు నీరు అందించే అనుబంధ నిర్మాణాలను పూర్తి చేయకపోవడం వల్ల 30 రోజుల్లో 30 టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేసుకునే లేదా వినియోగించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ లోపాలను సరిచేస్తే రాయలసీమకు విస్తృత ప్రయోజనాలు చేకూరుతాయని స్పష్టం చేశారు. చిన్న చిన్న అడ్డంకులు తొలగించి మిగిలిన నిర్మాణాలు పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ అంశాలను పక్కనపెట్టి జగన్మోహన్ రెడ్డి గారు చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పరిమిత ప్రయోజనాలే ఉంటాయని అభిప్రాయపడ్డారు. అవసరమైన అనుబంధ నిర్మాణాలు లేకపోతే తరలించిన నీరు కుందూ నది ద్వారా వరదలుగా మారి నెల్లూరు వైపు సముద్రానికి చేరే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా, రేవంత్ రెడ్డి గారు సూచించినట్లుగా పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకాన్ని ఆపి చంద్రబాబు నాయుడు గోదావరిబనకచర్ల పథకాన్ని తీసుకొచ్చినా, మౌలిక వసతులు పూర్తికాకపోతే రాయలసీమ ప్రాజెక్టులకు నిలకడైన ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో పోతిరెడ్డిపాడుబనకచర్ల కాంప్లెక్స్ ద్వారా 30 రోజుల్లో 120 టీఎంసీల నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు అందించే కార్యాచరణపై, రాయలసీమ ఎత్తిపోతల పథకం, గోదావరిబనకచర్ల అంశాలపై విస్తృతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు.రాయలసీమ ప్రాజెక్టుల కోసం పనిచేస్తున్న ప్రజాసంఘాలను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించి, స్వేచ్ఛాయుతంగా చర్చ జరిగే వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. రాయలసీమ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, అధికార పార్టీ ఎవ్వరూ రాయలసీమ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, కరువు నుంచి ప్రాంతాన్ని ఆదుకునే దిశగా స్పష్టమైన నిర్ణయాలు తీసుకునేందుకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని మరొక్కసారి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, బెక్కం చిన్న రామకృష్ణారెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, మహమ్మద్ పర్వేజ్, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, బిజ్జల కృష్ణమోహన్ రెడ్డి, పట్నం రాముడు, నిట్టూరు సుధాకర్ రావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి ఎన్ఎండి ఫరూక్.







-పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన రాష్ట్ర మంత్రి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం నాడు నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆయన, సుమారు లక్షలాది రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు భూమి పూజలు నిర్వహించారు.అభివృద్ధి పనుల వివరాలు:మల్దర్ పేట: ఇక్కడ ఉన్న లేడీస్ కమ్యూనిటీ టాయిలెట్స్ వద్ద మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను నూతనంగా నిర్మించనున్న ఆర్.సీసీ అవుట్‌ఫాల్ డ్రెయిన్ పనులకు మంత్రి ఫరూక్ భూమి పూజ చేశారు.పద్మావతి నగర్ (13వ వార్డు): పట్టణ సుందరీకరణలో భాగంగా అలైన్ సోలి నుంచి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు నూతనంగా నిర్మించనున్న డివైడర్ పనులకు శ్రీకారం చుట్టారు.నందమూరి నగర్ (37వ వార్డు): ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య మెరుగుదల కోసం కొత్తగా నిర్మించనున్న సీసీ డ్రెయిన్స్ (సిమెంట్ కాలువలు) నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు వార్డు ఇన్చార్జిలు, వార్డు ముఖ్య నాయకులు, క్లస్టర్లు, బూతు ఇన్చార్జిలు, స్థానిక మున్సిపల్ అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

కొలిమిగుండ్ల విలేఖరి( పల్లె వెలుగు న్యూస్)



రిపోర్టర్- సంజామల మండలం పేరుసోముల గ్రామంలో దూదేకుల చిన్నబాబు దౌర్జన్యాల 120 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించడం జరిగింది సర్వే నంబర్ 219. 251. 222. 126. 139. 131. 35 ఈ సర్వే నంబర్లు భూములను ఆక్రమించడం జరిగింది. సంజామల మండలంలోని గా. దత్తాపురం గ్రామంలో దాదాపు 90 ఎకరాల ప్రభుత్వ భూములు మిగులు భూములు పేరు స్వాముల గ్రామానికి చెందిన డి రమేష్ బాబు అతని కుటుంబము అక్రమంగా అధికారులను మభ్యపెట్టి దౌర్జన్యంగా కాజేసి ఆన్లైన్ ఎక్కించుకున్నాడు ప్రభుత్వ భూములు కాజేయడమే కాక దొంగ పత్రాల సృష్టించిన డి రమేష్ బాబు పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏ ఐ కే ఎస్ సంజామలలో ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని పేదలకు పంచకపోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు పంచుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు సిపిఐ నాయకులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న బి పుల్లయ్య రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు టి రాజశేఖర్ రైతు సంఘం నాయకులు ఎం సురేష్ సిపిఐ, నాయకులు అవుకు మండల కార్యదర్శి నాగాంజనేయులు సిపిఐ, కొలిమిగుండ్ల మండల కార్యదర్శి సూర్యనారాయణ,సంజామల రైతు సంఘం నాయకులు అబ్రహం, గోపాలకృష్ణ, అనిత, రామ లచ్చుమ్మ, రత్నమ్మ,జ్యోతి, వెంకట లచ్చుమ్మ,సుభాన్స హుస్సేన్ బి,కంబగిరి స్వామి, భాష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త భార్య సునీత మృతి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే

గూడూరు పల్లెవెలుగు జనవరి 5



గూడూరు పట్టణంలో వైసిపి కార్యకర్త సుధాకర్ భార్య సునీత బ్రెయిన్ స్ట్రోకు తో ఆదివారం మృతి చెందారు ఈ విషయం స్థానిక వైకాపా నాయకులు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ సమాచారం తెలపడంతో ఆయన గూడూరు పట్టణానికి చేరుకొని సునీత పార్థిక దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు అనంతరం మృతుని కుటుంబానికి పరామర్శిస్తూ అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు ఈయన వెంట గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పిఎన్ అస్లాం రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న కౌన్సిలర్లు ఖలీల్ భాష నందా కిషోర్ డ్రైవర్ మద్దిలేటి టీచర్ కిషోర్ కో ఆప్షన్ నెంబర్ మదర్ సాబ్ వైకాపా నాయకులు బోజుగు సుభాకర్ బోజుగు ప్రవీణ్ సత్యాలు ప్రభాకర్ సమీర్ మౌలాలి ఖయ్యూం పత్తి రాముడు గౌండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు 125 రోజుల పని దినాలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 5 :

ఉపాధి కూలీలకు ఇకనుండి 125 రోజుల పని దినాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు డాక్టర్ వసుధ రెడ్డి తెలిపారు. బండి ఆత్మకూరు మండలంలో సోమవారం వికసిత భారత గ్రామీణ ఉపాధి పై గ్రామ సభలను నిర్వహించారు. కాకనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఏపీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద వందరోజుల పని దినాలు ఉపాధి కూలీలకు గతంలో అందేవని కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు 125 రోజుల పని దినాలను పెంచిందని అన్నారు. శ్రామికులు శ్రమతో కూడిన పనులకే గతంలో పరిమితం అయ్యారని, ఇకపై ప్రధానం అంశాలకు ప్రాధాన్యత గ్రామీణ మౌలిక వసతులు,నీటి భద్రత, జీవనోపాధి కల్పన,వాతావరణ మార్పుల నిరోధక పనులు జరగనున్నట్లుగా ఆమె పేర్కొన్నారు. ఈ అదనపు 20 రోజుల పని వల్ల గ్రామీణ ప్రాంతాలలో కుటుంబాలకు ఆర్థిక భూతం లభించడమే కాకుండా వలసల నివారణ కూడా మార్గం సులభతరం అవుతుందని అన్నారు పెరిగిన పని దినాల ద్వారా గ్రామాల చుట్టుపక్కల మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే వీలుంటుందని అన్నారు ఈ మార్పులను గురించి కూలీలకు పూర్తి అవగాహన కల్పించి వారి పథకాన్ని వినియోగిం చుకోవాలని ఏపీఓ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి తోపాటు శ్రామికులు పాల్గొన్నారు.

# బద్వేల్ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయండి:



రవీంద్రారెడ్డి పోరు మామిళ్ల జనవరి 5( పల్లె వెలుగు )

కడప జిల్లా మార్కెట్ యార్డ్ జెడి రామాంజనేయులు ను సోమవారం బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఇటీవల ఏర్పాటుచేసిన రైతు బజారు గురించి వివరించమన్నారు. అదేవిధంగా కలసపాడు మండలం ఎగువ రామాపురం సమీపంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని కోరమన్నారు. ఆయన స్పందిస్తూ వెంటనే సంబంధిత స్థలాన్ని పరిశీలించి నివేదిక పంపించాలని సూచించారన్నారు. పుల్లివీడు గ్రామ సమీపంలో నిర్మిస్తు నిలిచిపోయిన మార్కెట్ గోడౌన్ గురించి తెలిపామన్నారు. సంబంధిత రికార్డును పరిశీలించి అంచలంచలుగా అభివృద్ధి చేద్దామని హామీ ఇచ్చారన్నారు. ఆయనతోపాటు కాసినయన టిడిపి నాయకుడు పోలిరెడ్డి ఉన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 06-01-2026

# జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గా వడ్డె బివిఎన్ రాజు



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాలలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి ప్రసాద్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిచబడిన వడ్డె బివిఎన్ రాజు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం తరుపున రాజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ రోజు నుండి జాతీయ బిసి సంక్షేమ సంఘం మరియు అన్ని బిసి కులాల అభ్యున్నత్తికై కృషిచేయాలని కోరారు. రాజు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి, నన్ను నమ్మి అప్పగించిన ఈ సదావకాశాన్ని ఒక బాధ్యతగా తీసుకొని బిసిల అభ్యునతికై పాటుపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా మధు, బ్రహ్మారాయుడు, సురేష్, వెంకటేష్ మరియు పలు బిసి కుల నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండిస్తే మానవజాతి ఆరోగ్యానికి ఎంతో మంచిది

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక



నంద్యాల డివిజన్ గడివేముల మండలం పెసర వాయి లో ఖరీఫ్ 2025 మరియు 2026 ఖరీఫ్ కార్యచరణలో భాగంగా ఎస్.ఎం.టి . రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది గ్రామంలో రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావడానికి 9 సూత్రాలను అలాగే సప్త సూత్రాలను పీఎండీఎస్ ఆర్డీఎస్ మరియు ఏటీఎం మోడల్ ఏ గ్రేడ్ మోడల్ గురించి వివరించడం జరిగింది, ఈ గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ బోర్డు డైరెక్టర్ చైర్మన్ శ్రీమతి శ్రీ వడ్డు లక్ష్మీదేవి పాల్గొనడం జరిగింది అలాగే వారికి ప్రకృతి వ్యవసాయ పి ఎమ్ డి ఎస్ మరియు ఏటీఎం మోడల్ మరియు కషాయాలు వారికి వివరించడం జరిగింది వారు ప్రకృతి వ్యవసాయం గురించి మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని క్రిమిసంహారక మందులు వాడడం వలన మానవజాతి లో ఉన్నటువంటి కొన్ని పక్షులు జంతువులు చనిపోవడం ద్వారా అదే విధంగా ఆరోగ్య పరిస్థితి కూడా అంతరించిపోవడం జరుగుతున్నది కావున ప్రజలు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కలిగితే కలిగి పంటలు పండిస్తే మానవజాతికి ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలుపుతూ భూసారాన్ని పెంచాలని 20 రకాల సీడ్స్ ను అందరూ తమ పొలంలో చల్లుకొని సాగు చేసుకోవాలని రైతులను కొనడం జరిగింది మరియు ఇంటిదగ్గర అందరూ ఏటీఎం మోడల్ వేసుకొని దేశవాళీ విత్తనాలతో పండించినటువంటి ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మన ఆరోగ్యం బాగుంటుందని అందరికీ వారు సంతోషంగా వివరించడం జరిగింది ఆర్ఎస్కే సిబ్బంది మరియు అంగన్వాడి వివో ఏ పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచి మరియు ఎంపీటీసీ అంగన్వాడి ఆశా కార్యకర్తలు మహిళలు మరియు పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.ద

# అన్నదాన సేవకు సత్కారం హొళగుంద



పల్లె వెలుగు జనవరి05

హొళగుంద లోని శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం అవరణంలో గత నెల 27 వతేదిన హిందూ సమ్మేళన కార్యకమానికి విచ్చేసిన హిందూ సోదరులకు సుమారు 5000 వేల మందికి భోజన సదుపాయం కల్పించిన టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవిందు గౌడ్ కు హిందూ సంఘం నాయకులు, బీజేపీ నాయకులు,గ్రామ పెద్దలు శాలువ కప్పి, పూలమాల తో ఘనంగా సన్మానించారు. అన్నదానం చేయడం పట్ల నిస్వార్థ సేవను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిష్ మంజునాథ్, జీరా వీరేష్, బీజేపీ నాయకులు చీదానంద, ఈడిగ ప్రసాద్,మహేష్, ఉలుగప్ప టీడీపీ నాయకులు వెంకట్ గిరి, పవన్ ఆచర్ పాల్గొన్నారు.

# తక్షణమే నికోలస్ మదురో,సిలియా నీ విడుదల చేయాలి.సిపిఐ

**-భారత ప్రభుత్వం అమెరికాపై ఒత్తిడి తీసుకొచ్చి దేశాల సార్వభౌ మాధికారాలను కాపాడాలి..**



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

వెనీజులా దేశంపై అమెరికా బాంబులతో దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడైన మధురో ఆయన భార్యను బందీలుగా పట్టు పట్టుకొని తీసుకపోవడం దుర్మార్గం చర్య.సిపిఐ అని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా నిరంతరం లాటిన్ అమెరికా దేశాల పైన అనేక ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నది. ఆయా దేశాలలో ఉన్న ప్రభుత్వాలను అస్థిర పరిచే ప్రయత్నాలు చేస్తున్నది. వనరులను, సహజ సంపదను, చమురు ,బంగారం వంటి నిలువలను దోపిడీ చేసుకొని లాభాలు గడించడం కోసం అమెరికా దాడులు చేస్తున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు పి మురళీధర్ తెలిపారు. అమెరికా ఆధిపత్యాన్ని, ఆర్థిక దోపిడి ఆలోచనలు వ్యతిరేకిస్తూ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్న వెనీజులా దేశం పైన కూడా తీవ్రమైన ఆంక్షలు విధించి ఆ దేశంలో ప్రభుత్వాలను పడగొట్టే కుట్రలకు తెరదీసిందని.అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వెనిజులా దేశం పై బాంబు దాడి చేస్తూ ఆ దేశ అధ్యక్షున్ని బందీగా పట్టుకెళ్ళి న్యూయార్క్ జైల్లో వేయడం అత్యంత దారుణం. ఈ చర్యను నిరసిస్తూ ప్రపంచంలోని అన్ని దేశాలలో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని . ట్రంపు సర్కార్ ఒక యుద్ధ పిపాసగా మారిందని గతంలో అమెరికన్ సామ్రాజ్యవాదం ఇరాక్, లిబియాల పైన కూడా ఇటువంటి దాడులు చేస్తూ ఆ దేశ అధ్యక్షులను బందీలుగా చేసి వారికి ఉరిశిక్షలు విధించడం జరిగింది. ఒక దేశాన్ని ఆక్రమించుకోవాలనుకున్నప్పుడు ఆ దేశం పైన అనేక రకమైన అబద్ధాలను ప్రచారం చేస్తున్నది అమెరికా . అని డ్రగ్స్ సరఫరా మూలంగానే మా దేశంలో పౌరులకు ఇబ్బంది అవుతుంది అని వెనుజులా పై ఒక తప్పుడు ప్రచారాన్ని చేసిందనిఇది తప్పుడు ప్రచారమే అని చెప్పటానికి ట్రంప్ మాట్లాడిన విషయాలే ఉదాహరణ. వెనీజులా లో ఉన్నటువంటి చమురు నిక్షేపాలను వెలికి తీసి ప్రపంచవ్యాప్తంగా అమ్ముతామని చెప్పటమేనని కేవలము సంపదను నిక్షేపాలను దోచుకోవడం కోసం మాత్రమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నదనేది ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతున్నదని అమెరికాలో ఉన్నటువంటి పౌరులు, కాంగ్రెస్ సభ్యులు కూడా ట్రంప్ దురాక్రమణకు వ్యతిరేకంగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనీయో కూడా ట్రంపు నిర్ణయాన్ని వ్యతిరేకించడం జరిగింది. అమెరికా మాజీ ఉపాధ్యక్షులు కమలహారిస్ వెనీజులా దేశ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడాన్ని ఖండించారు. ఒక దేశ సార్వభౌమాధికారం పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుని బందీగా చేయడం అంటే ఆధునిక వలస దేశాలను ఏర్పరచుకోవటమేనని అన్నారు. తక్షణమే మదురో దంపతులను విడుదల చేయాలని అదేవిధంగా భారత ప్రభుత్వం అమెరికా పైన ఒత్తిడి తెచ్చి ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన బాధ్యత మన ప్రభుత్వం పైన ఉన్నది. లేదంటే భవిష్యత్తులో అన్ని దేశాల పైన ఈ విధంగానే దాడులు కొనసాగే అవకాశం ఉన్నది. యుద్ధోన్మాద ట్రంపు నిర్ణయాలకు ఎదిరిస్తూ ప్రజలందరూ కూడా రోడ్ల మీదికి వచ్చి మధురోకు మద్దతుగా, అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్న వెనీజులా ప్రజలకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు తోనే దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీలు తగ్గింపు



పల్లె వెలుగు కోసిగి:

విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి అన్నారు.సోమవారం టిడిపి జిల్లా నాయకులు ముత్తురెడ్డి కోసిగి మండల కేంద్రంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్నాళ్ళను పొందుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు.గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజల అనేక కష్టాలు ఎదుర్కొన్నారన్నారు.విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయం అస్త్రం కాదు ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం.2019లో ముఖ్యమంత్రి అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారన్నారు.జగన్ తన ప్రమాణ స్వీకారం రోజున విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గిస్తానని ప్రకంభన పలికారు.2019 2024 మధ్య కాలానికి సంబంధించి 4,498 కోట్లు ట్రూఅప్ చార్జీలు అసలు చేసేందుకు ఏపీ ఆర్ సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాసింది. నిర్ణయం.అంతేకాకుండా ట్రూ డౌన్ అమల ద్వారా ఇది చార్జీలలో యూనిట్కు 13 పైసలు దక్కించిన కూటమి ప్రభుత్వం. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ రూ.3.5 వాసులు చేస్తే కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్ రూపాయలు రూ.1.50 లకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. జగన్ రెడ్డి పాలనలో రూ. 5.19లకు విద్యుత్ కొనుగోలు చేస్తే కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4.70 లకు కొనుగోలు చేస్తుంది.రోజురోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా కూటం ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్తును కొనుగోలు చేస్తుంది.అంతేకాకుండా రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనార్టీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్ పవన్ విద్యుత్ ఏర్పాటే లక్ష్యం ముందుకు సాగుతున్నారు.సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్,బీసీల వర్గాలకు కేంద్రం ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో రూ.(20)వేల అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నడిగేని అయ్యన్న, వక్రాని వెంకటేష్, జ్ఞానేష్,నరసింహులు, రామాంజనేయులు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ పోరాటం ఫలించింది కోసిగి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ సస్పెండ్





**-విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఏబిసిడబ్ల్యూఓ ను కూడా సస్పెండ్ చేయాలి.హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తాం..**

పల్లెవెలుగు కోసిగి:

కోసిగి మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) చేసిన పోరాటనికి హాస్టల్ నిర్వహణలో ఘోరంగా విఫలమైన వార్డెన్ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించిన (ఏబిసిడబ్ల్యుఓ) కు షోకాజ్ నోటీసులు జారీ చేయడం విద్యార్థి లోకం సాధించిన విజయమని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హాస్టల్ విద్యార్థుల సమస్యలపై డిసెంబర్ 23వ తేదీ జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది, స్పందించిన జిల్లా కలెక్టర్ హాస్టల్ తనిఖీ చేసి హాస్టల్ వార్డెన్ పై అసహనం వ్యక్తం చేస్తూ నోటీసులు జారీ చేశారు.వారం రోజుల్లోనే ఉన్నతాధికారులు ప్రాథమిక చర్యలు తీసుకున్నారని తెలిపారు. అయితే,కేవలం హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్తోనే సమస్య ముగిసిపోలేదని,అలాంటి వార్డెన్లకు వత్తాసు పలుకుతున్న ఏబిసిడబ్ల్యూఓ ను కూడా సస్పెండ్ చేయాలని తెలిపారు.హాస్టల్లో ఇంకా పలు కీలక సమస్యలు ఉన్నాయని అధికారులకు గుర్తు చేశారు. డిప్యూటేషన్ పేరుతో ఇతర ప్రాంతాలకు వెళ్ళిన హాస్టల్ వర్కర్లను వెంటనే వెనక్కి పిలిపించి,విధుల్లో చేర్చుకోవాలి అన్నారు.హాస్టల్ ఆవరణము ముందర ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని దాన్ని వెంటనే వేరే చోటుకు తరలించాలని,ఆలాగే, విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి విద్యార్థుల భద్రతను గాలికొదిలేసిన వాచ్మెన్పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ ప్రధాన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, కోరారు..లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, నవనీత్,మల్లికార్జున,గణేష్, రాము,నరేష్,వల్లి,తేజ, శ్రీఈరన్న, శేఖర్,ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

# భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం





**-ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ**

**గూడూరు పల్లెవెలుగు జనవరి 5**

ప్రభుత్వం అమలు చేసి రైతుల నమ్మకాన్ని నిలబెట్టిందని కోడుమూరు ఎమ్మెల్యేబొగ్గులదస్తగిరి పేర్కొన్నారు. సోమవారం గూడూరు మండల పరిధిలో ని పొన్నకల్ గ్రామంలో పట్టాదార్ పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల బొగ్గుల దస్తగిరి, మండల తహశీల్దార్, కూటమి నాయకులతో కలసి రైతు సోదరలకు పట్టాదా ర్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా మండల తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో రీసర్వే అనంతరం గత ప్రభుత్వం నాయకుడి ఫోటోతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతు సోదరలకు అభద్రతభావం ఏర్పిడినందు వల్ల వాటి స్థానంలో కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేసిందని రైతు సోదరలకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు కాగా జులకల్ పంచాయతీ రైతుల కు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందిస్తున్నామని మండల తహశీల్దార్ తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, రైతులకు భూ హక్కులపై పూర్తి భరోసా కల్పించాలనే లక్ష్యంతో రీ సర్వే జరిగిన గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను అందజేస్తోందని తెలిపారు. గతంలో ఉన్న నాయకుల ఫోటోలను,లోపాలను సరిదిద్దుతూ, భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఈ పాసు పుస్తకాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా రైతు అనుకూల విధానాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# కామ్రేడ్ పి సూర్యనారాయణ ఆశయసాధనకు కృషి చేయాలి

**పల్లెవెలుగు బేతంచర్ల ప్రతినిధి (జనవరి 2):-**

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య.**



అమరజీవి కామ్రేడ్ పాశం సూర్యనారాయణ ఆశయ సాధనకు ఎర్రజెండా పట్టిన ప్రతి నాయకుడు కార్మికులు కృషి చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎస్ కాజా బాషా అన్నారు. కార్మికుల హక్కుల కోసం అశువులు బాసిన అమరవీరుడు కామ్రేడ్ పి సూర్యనారాయణ 38వ వర్ధంతి సందర్భంగా బేతంచెర్ల సిఐటియు కార్యాలయము నందు సూర్యనారాయణ చిత్రపటానికి వై. ఎల్లయ్య, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలో గల కార్మికుల ఆశాజ్యోతి కామ్రేడ్ పి సూర్యనారాయణ గారి సమాధి స్తూపం వద్ద కు వెళ్లి నివాళులర్పించారు. అనంతరం ఆయనను స్మరించుకుంటూ కామ్రేడ్ జి వేణుగోపాల్ పాడిన"సూర్యుడా ఓ సూరన్న నువ్వు అస్తమించలేదయ్యా, వెలిగావు నీవు ఈ జగతిని మేలుకొలుప"అందుకో మా జోహార్లు పాట ఆయన మరణాన్ని మరియు ఆయన చేసిన ఉద్యమ పోరాట ఫలితాలను పాట ద్వారా వినిపించడంతో అందరిని కలిసి వేసింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం బేతంచెర్ల మండలంలో ఎర్రజెండా రెపరెపలాడానికి కామ్రేడ్ పి.సూర్యనారాయణ, మరియు ఆయన తండ్రిగారైన కామ్రేడ్ వెంకటయ్య గారి కృషి ఫలితమే అని కొనియాడారు. సూర్యనారాయణ అలియాస్ సూరన్న పాణ్యం సిమెంట్స్ ఫ్యాక్టరీలో ఆనాడు అప్రెంటిసుగా విధులు నిర్వహిస్తూ సిమెంట్ ఫ్యాక్టరీలో యాజమాన్యం కార్మికులను వేధిస్తున్న వేధింపులు శ్రామిక దోపిడీ తదితర మోసాలను గ్రహించి కార్మికుల పక్షాన నిలబడి కార్మికులందరినీ ఐక్యపరిచి సంఘంగా ఏర్పడి యాజమాన్యాన్ని మెడలు వంచి కార్మికుల హక్కులను సాధించడమే కాకుండా ఈనాడు సిమెంట్ నగర్ గ్రామం మేజర్ పంచాయితీ గా ఉంది అంటే కామ్రేడ్ పి సూర్యనారాయణ గారి కృషి ఫలితమే అని కొనియాడారు. ఇది చూసి సహించలేని ఆనాటి రాజకీయ కాంగ్రెస్ గుండాలు ఎన్నోసార్లు బెదిరింపులకు పాల్పడుతూ చంపుతామని బెదిరించడం జరిగింది. అయితే కార్మికుల పక్షాన ఉంటూ కార్మికుల హక్కుల శ్రేయస్సు కోసం తాను ప్రాణాలు వదలడానికైనా సిద్ధమని ధైర్యంతో ముందుకు సాగాడే తప్ప వెనుకడుగు వేయలేదు అని అన్నారు. ఓర్వలేని రాజకీయ నాయకులు తమ గుండాలను ఉసిగొలిపి 1988 జనవరి 5వ తేదీ వెనుక నుండి వచ్చి బాంబులతో హతమార్చడం రాజకీయ నాయకుల పిరికిపంద చర్య అని అన్నారు. ఇప్పటికీ బేతంచెర్ల మండలంలో వేల మంది సిఐటియు జెండా కింద 18 కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఉన్నారు అంటే ఆ మహానుభావుడు అమరజీవి కామ్రేడ్ పి సూర్యనారాయణ కృషి ఫలితమే అని అన్నారు. అందుకే ఆయన ఆశయ సాధన కొరకు మండలంలోని పట్టణం మరియు గ్రామాలలో గల నాయకులు కార్మికులు పిడికిలెత్తి కార్మికుల స్వేచ్ఛ స్వాతంత్రం కొరకు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ సహాయ కార్యదర్శి జి వేణుగోపాల్, కే రామకృష్ణ, జాకీర్ హుస్సేన్, పి వెంకటరమణ, పెద్ద నరసింహులు, జె శ్రీనివాసులు, తమ్ముడు చిన్న, సుబ్బరాయుడు, నాగరాజు, టింగు,హరికృష్ణ, బుడమక్క గారి పెద్దయ్య, ఒంటె కాజా భాష, ఆటో తిరుమలేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**పల్లెవెలుగు బేతంచెర్ల జనవరి**

**-విబి -జి ఆర్ ఏ ఏ ఎమ్ జి పథకాన్ని రద్దుచేయాలి:-**





బేతంచెర్ల మండలం లోని రంగాపురం, అంబాపురం, గొర్లగుట్ట గ్రామాలపంచాయతీ కార్యదర్శులకు మరియు ప్రత్యేక గ్రామసభలో పాల్గొంటున్న అధికారుల బృందనికి, చట్టాన్ని ఉప సంహరించుకోవాలని కోరుతూ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం(గూ×ఖూ)బేతంచెర్ల మండలకమిటిఆధ్వర్యంలో3గ్రామాల లొ రైతుల తో కలసి అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లొ రైతుసంఘశీ జిల్లాఉపాధ్యక్షులు లు జ.సుబ్బారాయుడు, మండల కార్యదర్శి రామమోహన్ లు మాట్లాడుతూ, భారత ప్రభుత్వం చారిత్రాత్మకమైనమహాత్మా గాంధీ జాతీయగ్రామణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, వాటి స్థానంలో వికసిత భారత రోజోగార్ అజీవిక మిషన్, గ్రామీణ అనే చట్టాన్ని చేసినది. ఈ చట్టం రద్దు చేయడం వల్ల దేశంలోనే వ్యవసాయ కూలీలు, పేద, కౌలు రైతులందరికీ నష్టం వాటిల్లుతుంది. ఉన్న ఉపాధిని హరించి వేసే ఈ కొత్త చట్టాన్ని బలవంతంగా అమలు చేయడం కోసమే నేడు గ్రామసభలు జరుపుతున్నదని. ఈ చట్టంపై మా వ్యతిరేకతను గ్రామ సభకు వచ్చిన అధికారుల ద్వారా భారతప్రభుత్వానికి తెలియజేయాలని అధికారులందరినీ కోరుతున్నాము. రైతు సంఘం మరియు గ్రామంలోని ఉపాధి కూలీలు అందరం కలిసి చట్టాన్ని మేము తిరస్కరిస్తున్నాము. ఎందుకంటే గతంలో ఉన్న చట్టం స్వాతంత్ర సమరయోధుడైన మహాత్మా గాంధీ పేరు ఉన్నది. పేరు మార్పుతో కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ దురుద్దేశం అమలు చేసి, జాతిపిత గాంధీజీని అవమానించిందని,అలాగే గత చట్టం పని కోరే ప్రతి గ్రామీణ కుటుంబానికి చట్టబద్ధమైన ఉపాధి హక్కు కల్పించేదిగా ఉన్నదని, నేటి చట్టం ఈ హక్కును నిరాకరించేదిగా ఉన్నది. ఇది డిమాండ్ ఆధారిత వ్యవస్థను రద్దుచేసి, కేంద్ర ప్రభుత్వం ముందే నిర్ణయించిన బడ్జెట్ కు అనుగుణంగా డిమాండ్ ను పరిమితం చేసే కేంద్రీకృత సరఫరా ఆధారిత నమూనాను ప్రవేశపెడుతున్నదని, కేంద్ర ప్రభుత్వం చెల్లించే నిధుల శాతం తగ్గించుకొని, రాష్ట్రాలు 40 శాతం భరించమని బలవంతంగా రాష్ట్రాలపై భారం వేస్తున్నది.రాష్ట్రాలకు కేటాయించే నిధులను స్వేచ్ఛగా వినియోగించే నిర్ణయించే అధికారం పొందుతుందని,తద్వారా రాష్ట్రాల్లో సృష్టించబడే ఉపాధి రోజుల సంఖ్య కూడా తగ్గిపోతుందని, కార్మికుడు పని కోరినప్పుడు కాకుండా, ముందుగా ఆమోదించిన వికసిత గ్రామపంచాయతీ ప్రణాళికలు మరియు నార్మిటివ్ కేటాయింపుల ఆధారంగా మాత్రమే పనులు కల్పించే,విబి, జి రాంజీ చట్టంలోని నిబంధనలను మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం ఖర్చులు 40 శాతం భరించాలి. ఇది ఆచరణలో సాధ్యం కానిది. క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి,రద్దు చేసే ప్రయత్నంలో ఉన్నదని కావున మేమంతా గతంలో ఉన్న మహాత్మా గాంధీజీ జాతీయ గ్రామణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, కొత్తగా చట్టం చేసిన విబి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, ఉపాధి కూలీల అభివృద్ధి కోసం కింది డిమాండ్స్ ని పరిష్కరించాలని కోరుతున్నాము. అలాగే ను బలోపితం చేయాలని, పని దినాలను 100 నుండి 200 రోజులకు పెంచాలని,కనీస వేతనం రోజుకు 700 రూపాయల కంటే తక్కువ కాకూడచూడాలని,వేతనాలను రోజువారి లేదా వారాంతపు చెల్లింపులతో ఆలస్యం లేకుండా చెల్లించాలని,పర్యవేక్షణ మరియు ప్రణాళికల కోసం గ్రామ సభలకు పూర్తి అధికారం ఇవ్వాలి,వ్యవసాయం మరియు అనుబంధ రంగాలతో మహాత్మా గాంధీ జాతీయగ్రామణ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలి. పై డిమాండ్స్ పరిష్కారం ద్వారా వ్యవసాయ సంక్షోభం, గ్రామీణ అప్పుల భారం, వలసల నివారణ, రైతుల ఆత్మహత్యల నివారణ చేపట్టాలని ఈ అధికారులకు తెలియజేసారు. అంబాపురం గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్ మరియుగ్రామ కార్యదర్శి మరియు ఆయా గ్రామా కార్యదర్శులు వినతి పత్రాన్ని పై అధికారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లొ రైతుసంఘశీ నాయకులు అ.కిష్టన్నా, శ్రీనివాసులు, పద్మావతమ్మ, రామచంద్రుడు, గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

## ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి



**మహానంది, పల్లె వెలుగు**

సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం మహానంది మండల పరిధిలోని నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారి బోయలకుంట్ల మెట్ట ఆర్చి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధృవపత్రాలు, త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేని పలువురికి వాహనదారులకు జరిమానాలు విధించారు. ఎస్ ఐ మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు.ప్రతి ఒక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు, వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.ఆటోలు,నాలుగు చక్రాల, వాహనాలు నడిపేవారు, కచ్చితంగా యూనిఫాంలు ధరించాలని, వాహనాలకు పొల్యూషన్ సర్టిఫికెట్లు ఉండాలని, సీటు బెల్టును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానందిలో సినీ దర్శకుడు పూజలు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో సినీ దర్శకుడు తేజ తోపాటు సినిమా రంగానికి చెందిన సుధాకరరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, అభినందన్ పూజలు నిర్వహించారు. వీరికి బొల్లవరం గ్రామానికి చెందిన సినీ సహాయ దర్శకులు గుండా హరిశ్చంద్రప్రసాద్, మండల జనసేన నాయకులు డమాల చందు స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం ,కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అలంకార మండపంలో ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి ప్రసాదాలు అందజేయగా, వేదపండితులు హనుమంతరాయశర్మ,అర్చకులు కొమ్మద్ది సుబ్బయ్య, సునీల్ కుమార్ లు ఆశీర్వాదం చేశారు. సినీ దర్శకుడు తేజ మాట్లాడుతూ.. తను వినూత్న కథతో కొడుకును హీరోగా పెట్టి తీస్తున్న సినిమాకు అవసరమైన ప్రదేశాలను ఎంపిక చేసుకుంటు న్నట్లుగా తెలిపారు.మహానంది దేవస్థానం వెనుక భాగంలోని అడవి ప్రాంతంలోనూ సన్నివేశాలకు చిత్రీకరణకు అనువైన ప్రదేశాలను మరో వారం రోజుల్లో వచ్చి పరిశీలిస్తామని చెప్పారు.

# సీజనల్ హాస్టల్స్ వలస విద్యార్థులకు విద్యార్థులకు వరం

**మండల విద్యాధికారి కబీర్ సబ్‌హోళగుండ**






**పల్లె వెలుగు జనవరి 05**

సీజనల్ హాస్టల్స్ వలస విద్యార్థుల కోరం లాంటివి అని మండల విద్యాధికారి కబీర్ సాబ్ అన్నారు సోమవారం మండల కేంద్రమైన వలగుందలో అంబేద్కర్ మరియు వరలక్ష్మి ఎస్ హెచ్ జి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సౌజన్యంతో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్ ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులకు విద్య బోధన చక్కగా అందిస్తున్నారని నిర్వాకులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు మారుమూల మండలంలో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువ శాతం వలసలు వెళ్లడం వల్ల విద్యార్థిని విద్యార్థుల చదువుల అర్ధాంతరంగా ఆగిపోకుండా సీజనల్ హాస్టల్ ద్వారా అడ్డుకట్ట వేయడం జరుగుతుందన్నారు విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజ్, సిఆర్ఎంటి తుకారాం, ఉపాధ్యాయుల దుర్గయ్య, సాహెబ్, రాష్ట్రాలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 06-01-2026

# విబి-జి ఆర్ఎఎమ్ జి చట్టాన్ని రద్దు చేయాలి. ఎమ్ జి ఎన్ అర్ ఈజిఎ చట్టాన్ని పునరుద్ధరించాలి



**రుద్రవరం.పల్లె వెలుగు:**
రుద్రవరం మండలం చిన్న కంబలూరు గ్రామంలో జరిగిన గ్రామసభలో వ్యవసాయ కార్మికులు, రైతులు కూలీల కు నష్టం కలిగించే విధంగా కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత భారత రోజోగార్ అజీవిక మిషన్ గ్రామీణ, విబి -జి-ఆర్ఎఎమ్ జి చట్టాన్ని రద్దు చేయాలని,2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు ఆధ్వర్యంలో గ్రామ ఉపాధి కూలీలు అంతా కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి అరవింద్ నాయక్ కి వినతి పత్రంసమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు రామచంద్రుడు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తనకున్న సంఖ్యాబలాన్ని ఉపయోగించుకొని ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలను లెక్కచేయకుండా దేశంలోనే గ్రామీణ పేదలందరికీ నష్టం కలిగించే విధంగా విడి జి ఆర్ ఎ ఎమ్ జి చట్టాన్ని తెచ్చిందని, స్వాతంత్ర్య సమర యోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి తన రాజకీయ దురుద్దేశాన్ని చాటుకుందని, గతంలో ఉన్న చట్టంలోని అనేక అంశాలను సవరించిందని అన్నారు. ఫలితంగా పని కోరే ప్రతి గ్రామీణ కుటుంబానికి చట్టబద్ధమైన ఉపాధిని నిరాకరిస్తుందన్నారు. పనిని బట్టి నిధులు కాకుండా నిధులను బట్టి పనిని సవరణ చేశారని, దీనిలో పని డిమాండ్ అనే అంశం లేకుండా పోయిందన్నారు. అంతేకాకుండా కేంద్రం రాష్ట్రాలకు కేటాయించే నిధులను స్వేచ్ఛగా వినియోగించే నిర్ణయించే అధికారం రాష్ట్రాలకు పోతుందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ పనుల సీజన్లో 60 రోజుల పాటు పనిని నిలిపి వేయాలని వంకతో కూలీలందరికీ ఉపాధి లేకుండా పని దినాలను తగ్గించే చర్య చేయబడుతుందన్నారు. గతంలో 90 శాతం నిధులు కేటాయించే కేంద్ర ప్రభుత్వం, ప్రస్తుతం తన వాటా తగ్గించుకొని కేవలం 60 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తామని చెప్పి బలవంతంగా రాష్ట్రాల మీద భారం మోపుతున్నది. ఇప్పటికే నిధుల లేమితో బాధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధుల్ని కేటాయించలేక క్రమంగా రాష్ట్రం కేంద్రం కలసి కూలీలకు ఉపాధి లేకుండా చేసేందుకే పన్నాగం పన్నుతున్నాయన్నారు. అందువల్ల మా విన్నపాన్ని గ్రామసభలో పాల్గొన్న అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకువెళ్లాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మళ్లీ పునరుద్ధించాలని, కూలీలకు నష్టదాయకమైన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, పని దినాల సంఖ్యను 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం రోజుకు 700 రూపాయల కంటే తక్కువ కాకుండా చూడాలని, వారానికి ఒక్కసారి వేతనాలు చెల్లించాలని, ఉపాధి పనుల పర్యవేక్షణ మరియు ప్రణాళికల కోసం గ్రామ సభలకు పూర్తి అధికారం ఇవ్వాలని, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలతో ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి వ్యవసాయ సంక్షోభం, గ్రామీణ పేదల అప్పుల భారం, వలసల నివారణ, రైతుల ఆత్మహత్యల నివారణ చేసే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేటి లు, పి రామకృష్ణారెడ్డి, కంబన్న కూలీలు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు ఏర్పాటు చేయాలి.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల.**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచే ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కళాశాల మైదానం సుందరీకరణ, జెండా వందనం ఏర్పాట్లు ఆకర్షణీయంగా చేపట్టాలని నంద్యాల ఆర్డీఓ, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లను సూచించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రతి కార్యక్రమం 15 నిమిషాల నిడివి గల నాలుగు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌కు సంబంధించిన ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఐ అండ్ పిఆర్ అధికారులను ఆదేశించారు. డీఆర్డీఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమ శాఖలు, అగ్నిమాపక శాఖతో పాటు అన్ని సంక్షేమ శాఖలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతిబింబించేలా శకటాలను ఆకర్షణీయంగా రూపొందించాలని సూచించారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు.వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులకు అప్పగించిన విధులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, జిల్లా అభివృద్ధిపై సందేశ నివేదికను పూర్తి స్థాయిలో సిద్ధం చేసేందుకు అవసరమైన సమాచారాన్ని డీఐపీఆర్‌ఓకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రికలను వేడుకలకు రెండు రోజుల ముందుగానే పంపిణీ చేయాలని డిఆర్ఓ ను సూచించారు. ప్రతి శాఖ నుండి ఉత్తమ సేవలు అందించిన ఇద్దరు ఉద్యోగుల పేర్లను మాత్రమే ప్రశంస పత్రాలకు సిఫారసు చేయాలని స్పష్టం చేశారు.




# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 78 ఫిర్యాదులు.

## -విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 05-01-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 78 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని....
1).ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి సుమారు 7,50,000/- రూపాయలు తీసుకొని డబ్బులు ఇవ్వకుండా ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిందని నాకు న్యాయం చేయండని ఇందిరానగర్ ఒంగోలుకు చెందిన ఓబులేసు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2). ఎల్ఐసి నందు ఏజెంట్ గా పనిచేస్తున్న బి.లక్ష్మీనారాయణ నన్ను నమ్మించి 13 సంవత్సరాలకు గాను 1,87,365 కట్టించుకొని 13 సంవత్సరాల తర్వాత 1,06,271 రూపాయలు వస్తుందని ఇదే తీసుకోవాలని నన్ను బెదిరిస్తున్నాడు. నాకు న్యాయం చేయండని నంద్యాల సాయిబాబా నగర్ కు చెందిన కృష్ణ కుమార్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నువ్వు నాతో కాపురం చేయాలంటే అదనపుకట్నం తీసుకురావాలి లేదంటే బయటికి పో అని నా భర్త నన్ను శారీరకంగా మానసికంగా నిత్యం వేధిస్తున్నాడు నాకు న్యాయం చేయండని గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బాధితురాలు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 4). మా తల్లి కి సంబంధించిన రెండు ఎకరాల పొలాన్ని ఈడిగ రామకృష్ణ కబ్జా చేసుకొని తన కొడుకు శివ గౌడు పేరు మీద ఎక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని నాకు న్యాయం చేయండని డోన్ కోసం చెందిన ఈ.రామకృష్ణ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 5). జెసిబి తో నా కళ్ళంల్లో చెట్లు పీకించి చేనుకు అడ్డంగా రాస్తా లేకుండా చేశారని నాకు న్యాయం చేయండని మిడ్తూరు మండలం తలముడిపి గ్రామానికి చెందిన అంకిరెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.



# అధికారులను ఘనంగా సన్మానించిన.. సర్పంచ్



**వెల్దండ జనవరి 05 పల్లె వెలుగు దినపత్రిక:**
వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ సోమవారం వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సై లు గ్రామంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి సర్పంచ్ సానుకూలంగా స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చల్లా వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ చొప్పరి రామకృష్ణ, సభ్యులు అందోజు శిరీష శ్రీనివాస్ చారి, నాయకులు చిలికేశ్వరం యాదయ్య, కాసోజు బ్రహ్మాచారి, కొమ్ము రవి, పకాడీ రామాంజనేయులు, వినోద్ కుమార్, పోలే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పగండ్ల బీఎంసీ అధ్యక్షులుగా కానుగుల రవికుమార్

**వెల్దండ జనవరి 05 పల్లె వెలుగు దినపత్రిక:**
మండల పరిధిలోని గొప్పగాండ్ల బిఎంసి అధ్యక్షుడిగా కానుగుల రవికుమార్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , సర్పంచ్ మరియు రైతులు రవికుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎంసీ అధ్యక్షులు అవకాశం కల్పించిన రైతులకు, పాలసీతలీకరణ చైర్మన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ జంగయ్య, నాయకులు నారకట్ల రమేష్, శ్రీధర్, వెంకట, దినేష్ కుమార్, రాజు గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన సర్పంచ్ లను ఘనంగా సన్మానించిన రాజు నాయక్



**వెల్దండ జనవరి 05 పల్లె వెలుగు దినపత్రిక:**
వెల్దండ మండలంలో నూతనంగా ఎన్నికైన అల్లం తోట బావి తండా సర్పంచ్ రోజా అరుణ్ నాయక్, గానుగట్టు తండా సర్పంచ్ లచ్చిరాం నాయక్, ఉబ్బల గట్టు తండా సర్పంచ్ కేస్య నాయక్, తిమ్మినోని పల్లి సర్పంచ్ హరి కిషన్ నాయక్, కేస్లీ తండా సర్పంచ్ శ్రీను నాయక్ లను వెల్దండ మండల ఉపసర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు వడ్త్యావత్ రాజు నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, సాజ్యా నాయక్, రాజశేఖర్, శివ లాల్, గిరిజన సంఘం నేతలు నర్సింగ్ నాయక్, సుధీర్ నాయక్, రమేష్ నాయక్, రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ జీవుల నాయక్, మరియు పలువురు గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న మహిళకు సర్పంచ్ ఆర్థిక సహాయం.

**వెల్దండ జనవరి 05 పల్లె వెలుగు దినపత్రిక:**
మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన ఎనుముల రేణమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు తేనెటీగల దానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోతేపల్లి గ్రామ సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ ఆమెను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్కండేయుడు, యాదగిరి, ఎగిరి శెట్టి శివ, శివ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



పల్లె వెలుగు
వైయస్సార్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికష్ట కాలంలో ఉన్న తమ కార్యకర్తల కుటుంబాలకు వైఎస్ఆర్ పార్టీ ఎల్లప్పుడు అండగా.ఆదోని పల్లె వెలుగు జనవరి 5 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నిబద్ధ కార్యకర్త, పాల వ్యాపారి పాల అంజి అకాల మరణం చెందడం అత్యంత విషాదకరమైన విషయం. ఈ విషాదకరమైన వార్త తెలుసుకున్న వెంటనే ఆదోని నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై.సాయి ప్రసాద్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు,పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తూ, పాల అంజి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో తమ కార్యకర్తల కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పాల అంజి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు.

## శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర మహా రథోత్సవంలో వైయస్సార్ పి యువ నాయకులు వై .ధరణి రెడ్డి







ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 5
కర్నూలు జిల్లాఎమ్మిగనూరు పట్టణంలో వెలసిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర కు హాజరైన వైఎస్సార్సీపీ నేత వై. ధరణి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మురళి రెడ్డి, భీమ్ రెడ్డి విశ్వనాథ్ రెడ్డి సర్పంచ్ భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో యూత్ కాంగ్రెస్



### -మండల అధ్యక్షులు మట్ట భరత్

వెల్దండ జనవరి 05 పల్లె వెలుగు దినపత్రిక:
కలియుగ వైకుంఠ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి సోమవారం వెల్దండ మండలం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొట్ట భరత్ గౌడ్ ప్రత్యేక దర్శనం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మట్ట సతీష్ గౌడ్, మట్ట అనిల్ గౌడ్, కమ్మగోని శరత్ తదితరులు పాల్గొన్నారు. శశిధర్, మహేష్, రామచంద్రయ్య, నరసింహ, శశికాంత్,అలీలొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న శిరువెళ్ల సిఐ దస్తగిరి బాబుపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన సిపిఐ

-తప్పుడు కేసులు బనాయించిన శిరువెళ్ల సిఐ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలి.



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.-
నంద్యాల జిల్లా శిరువెళ్ల సిఐ దస్తగిరి బాబు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ అమాయకులపై తప్పుడు కేసులు బనాయించడం తగదని సిరివెళ్ల సిఐపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కి ఫిర్యాదుతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ సిపిఐ ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే. భాస్కర్ రుద్రవరం సిపిఐ మండల కార్యదర్శి పి. బాల నరసింహులు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా శిరువెళ్ల మండలం ఇసుకపల్లి గ్రామానికి చెందిన దళితుడు పాములేటి. తన మామగారికి సంబంధించిన ప్రభుత్వ భూమిలో ప్రోక్కులేనితో చదును చేస్తుంటే పక్క పొలానికి చెందిన తెలుగుదేశం నాయకుడు లక్ష్మీకాంత్ తన పలుకుబడితో పోలీస్ యంత్రాంగాన్ని పిలిపించుకొని తప్పుడు కేసుతో చదును చేసేందుకు వచ్చిన మిషను పోలీస్ స్టేషన్ తరలించి. దళితుడు పాములేటిని ప్రోత్సహించాడని అనుమానంతో సిపిఐ ఇసుక పల్లె శాఖ కార్యదర్శి మధు. అతని అన్నలపై తప్పుడు కేసులు శిరువెల్ల సీఐ దస్తగిరి బాబు బనాయించడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. శిరువెళ్ల సిఐ దస్తగిరి బాబు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తూ చట్టాన్ని అధికార పార్టీ నాయకులకు చుట్టంల చేయడము బాధాకరమని, వెంటనే సిఐ దస్తగిరి బాబు పై చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితులపై బనాయించిన తప్పుడు కేసులను ఎత్తివేసి వారికీ న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కి విన్నవించడం జరిగిందని తెలిపారు.

## పోలీసు సేవలు ఇక మరింత సులభం: వాట్సాప్‌లోనే కాపీ డౌన్‌లోడ్!



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
'మన మిత్ర' సేవలను ప్రారంభించిన జిల్లా ఇన్-ఛార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు.. ఒక్క మెసేజ్‌తో పని పూర్తిపారదర్శకత కోసమే ఈ వినూత్న సౌకర్యంపల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ 'మన మిత్ర' ద్వారా ఇప్పుడు ఎఫ్.ఐ.ఆర్ ప్రతిని సులభంగా పొందవచ్చని కర్నూలు జిల్లా ఇన్-ఛార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ వెల్లడించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ఈ సేవలకు సంబంధించిన వివరాలను మీడియాకు వివరించారు.గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఫిర్యాదుదారులు తమ కాపీ కోసం పోలీసు స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా వారి మొబైల్ ఫోన్ ద్వారానే డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. డౌన్‌లోడ్ చేసుకునే విధానం:బాధితులు లేదా ఫిర్యాదుదారులు తమ మొబైల్‌లో ఈ క్రింది సులభమైన దశలను పాటించాలని ఎస్పీ సూచించారు:మొదట 95523 00009 నంబర్‌ను మొబైల్‌లో సేవ్ చేసుకోవాలి.వాట్సాప్‌లో ఈ నంబర్‌కు ' అని మెసేజ్ పంపాలి.అనంతరం వచ్చే మెనూ నుండి అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి.అవసరమైన వివరాలను (క్రైమ్ నంబర్, స్టేషన్ పేరు వంటివి) నమోదు చేస్తే వెంటనే కాపీ మొబైల్‌లోకి వస్తుంది.అధికారులకు ఆదేశాలు:జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ 'మన మిత్ర' సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. డిజిటల్ సేవలను ఉపయోగించుకోవడం ద్వారా సమయం ఆదా అవ్వడమే కాకుండా, పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# శివసేవకులతో సమావేశం









పల్లె వెలుగు శ్రీశైలం
శ్రీశైల దేవస్థానంలో దేవస్థానములో స్వచ్ఛంద సేవను అందిస్తున్న శివసేవకుల బృందాల నిర్వాహకులతో రోజు కార్య నిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సమావేశంలో స్వచ్ఛందసేవకు సంబంధించి పలు సూచనలను చేశారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శివసేవకుల స్వచ్ఛందసేవను దేవస్థానం మరింత విస్తృతంగా వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. స్వచ్ఛందసేవకు ఆసక్తిగల వారు ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఈ ఆన్‌లైన్ విధానంలో బృందాలుగా లేదా వ్యక్తిగతంగా కూడా స్వచ్ఛందసేవకు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. శివసేవకులు సేవను నిర్వహించు సమయంలో దేవస్థానమే తాత్కాలిక గుర్తింపుకార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సేవాసమయంలో శివసేవకులకు గుర్తింపు కోసమై దేవస్థానం అధికార చిహ్నం (లోగో) తో స్కార్ఫ్‌ను అందజేస్తుందన్నారు. శివసేవకులలో తగు అవగాహన పొందేందుకుగాను దేవస్థానం కరదీపికను ( పాకెట్ సైజు పుస్తకాన్ని) కూడా అందజేస్తుందన్నారు.అదేవిధంగా సమయానుకూలంగా శివసేవకులకు దేవస్థానం అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తుందన్నారు.ఇంకా వారుమాట్లాడుతూ శివసేవకులు క్యూకాంప్లెక్సు, క్యూలైన్ల నిర్వహణ, ఆలయ ప్రాంగణం, అన్నప్రసాదవితరణ, కల్యాణకట్ట మొదలైనచోట్ల స్వచ్ఛందసేవను అందించాలన్నారు.స్వచ్ఛందసేవకులందరు కూడా అంకితభావంతో భక్తులకు సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా యాత్రికులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు.ప్రతి యాత్రికుడిని కూడా దేవస్థానానికి వచ్చిన అతిథిగా భావించాలన్నారు. అదేవిధంగా శివసేవకులు వారికి కేటాయించిన ప్రదేశాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సేవలను అందజేయాలన్నారు. శివ సేవకులందరు కూడా సమయపాలన పాటించడం ఎంతైనా అవసరమన్నారు.సేవా సమయంలో భక్తులు అడిగే సమాచారాన్ని కూడా సేవకులు ఓపికతో తెలియజేయాలన్నారు. ఈ సాధారణ సమాచారాన్ని దేవస్థానమే శివసేవకులకు సమకూరుస్తుందన్నారు. దేవస్థాన అధికారులు, సిబ్బంది అందరు కూడా శివసేవకులకు పూర్తి సహయ సహకారాలు అందిస్తారన్నారు.దేవస్థానం అధికారులతో తగు సమన్వయం చేసుకుంటూ స్వచ్ఛందసేవకులు స్వచ్ఛందసేవలు అందించాలన్నారు.ఈ సమావేశంలో శివసేవకుల విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి కె. వెంకటేశ్వరరావు, పర్యవేక్షకురాలు టి. హిమబిందు తదితర సిబ్బంది, స్వచ్ఛందసేవా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు దినపత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 06-01-2026

# ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో విజయవంతంగా అమలు కావాలి





**-చాబోలు గ్రామంలో 500 మందికి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ.రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

భూ సంబంధిత సమస్యలను పరిష్కరించి రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల రూరల్ మండలం చాబోలు గ్రామంలో మంత్రి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా (పిఎంఅభిమ్) పథకం కింద గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు, మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పల్లె పండుగ2.0లో భాగంగా ఏర్పాటు చేసిన మినీ గోకులాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, "మీ భూమి మీ హక్కు" కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలను పరిష్కరించి, పూర్తి వివరాలతో రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను అర్హులైన రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే చాబోలు గ్రామంలో 500 మందికి మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు భూమిపై పూర్తి హక్కు కల్పించడంతో పాటు భద్రత కూడా పెరిగిందన్నారు. గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు కోసం సొంత స్థలాన్ని దానం చేసిన దాతను మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల సంక్షేమం కోసం వ్యక్తిగతంగా ముందుకొచ్చి భూమి దానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అందాల్సిన మౌలిక అవసరాలేనని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత విద్యాభివృద్ధి వైపు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశగా గ్రామ సర్పంచ్ చొరవ తీసుకొని, యువతను విద్య వైపు ప్రోత్సహించాలని మంత్రి కోరారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూసంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో తగ్గించాలనే ఉద్దేశంతో రీసర్వే ప్రక్రియను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. గతంలో సర్వే, విస్తీర్ణం, ఆన్లైన్ అడంగల్, అన్నదమ్ములు-దాయాదుల మధ్య వివాదాలు రెవెన్యూ లేదా సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే పరిష్కారం అయ్యేవని, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో రీసర్వే ఫేజ్2, 3, 4లను ప్రారంభించామని తెలిపారు. ఫేజ్4లో భాగంగా 30 గ్రామాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రీసర్వే పూర్తైన గ్రామాల్లో ప్రతి నెల 9వ తేదీలోపు ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నంద్యాల జిల్లాకు ఇప్పటివరకు 52,091 పాసు పుస్తకాలు అందగా, అందులో నంద్యాల నియోజకవర్గానికి చెందిన 10,244 పాసు పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. చాబోలు గ్రామంలో 500 మంది రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాసు పుస్తకాలలో ఏవైనా సమస్యలు ఉంటే మండల సర్వేయర్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రజల అభ్యర్థన మేరకు ఇప్పటికే కొంత మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన రహదారులను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కెసి కెనాల్ గ్రామం మధ్యలో వెళ్తున్న ప్రాంతంలో రోడ్డు లెవెలింగ్ అవసరమని కోరగా, ఇరిగేషన్ అధికారుల ద్వారా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే జంక్షన్ ప్రమాద జోన్‌గా ఉన్నందున ఎన్హెచ్40 అధికారులతో చర్చించి తగిన భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామంలో గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటుకు ఆరు సెంట్ల భూమిని దానం చేసిన ముల్లా మొహమ్మద్ ఇలియాజ్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామాల్లో స్వచ్ఛ గ్రామ సభలు నిర్వహిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్కరూ పొందాలని గ్రామస్థులకు సూచించారు.జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ, మీ భూమిమీ హక్కు కార్యక్రమం ద్వారా జిల్లాకు ఇప్పటివరకు 52,091 పట్టాదారు పాసు పుస్తకాలు అందగా, అందులో 16 వేల పాసు పుస్తకాలను ఇప్పటికే పంపిణీ చేసినట్లు తెలిపారు. కెసి కెనాల్ డిసి ఛైర్మన్ ఇలియాజ్ బాషా, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, రూరల్ తహశీల్దార్ శ్రీవాణి, చాబోలు గ్రామ సర్పంచ్ కడియం మౌనిక తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విజయ పాల డైరీ వద్ద ఉద్రిక్తత పదో తారీకు నిజాలు బయటపడతాయి

**డైరీ వద్ద డిబేట్‌కు సవాల్  భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



విజయ పాల డైరీ వద్ద సోమవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. డైరీ త్రి సభ్య కమిటీ ముందు ముత్యాలపాడు సొసైటీ పాలకవర్గ సభ్యులు హాజరుకావాలని ఇచ్చిన నోటీసుల నేపథ్యంలో ఈ రోజు సమావేశం జరగాల్సి ఉండగా,కమిటీ మరోసారి పదో తారీకు వరకు వాయిదా వేయడంతో వివాదం మరింత ముదిరింది.ఈ సందర్భంగా డైరీ వద్దకు చేరుకున్న ఆళ్లగడ్డ టీడీపీ యువ నేత భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూతీవ్ర స్థాయిలో పాలకవర్గంపై ప్రశ్నలు సంధించారు.ఇది నేను డైరీకి రావడం రెండోసారి.ఈ రోజు కూడా వాయిదా వేశారు.పదో తారీకు మళ్లీ ఏం డ్రామా చేస్తారో తెలియదు అన్నారు.కానీ కచ్చితంగా నేను వస్తా" అని స్పష్టం చేశారు.వాళ్లు సమాధానం చెప్పడానికి,వినడానికి సిద్ధంగా ఉంటే తప్పకుండా వస్తానని భూమా విఖ్యాత్ రెడ్డి తెలిపారు.వాళ్లు అడిగిన ప్రశ్నలకే కాదు,నాకు కూడా చాలా ప్రశ్నలు ఉన్నాయి. సంవత్సరం పాటు పాలు పోయని వారు ఎలా డైరెక్టర్లు అయ్యారు.?డైరెక్టర్లే కాకుండా ఎలా చైర్మన్లుగా కూర్చున్నారు??" అంటూ నిలదీశారు.ఇటీవల కొందరు ప్రెస్ మీట్లు పెట్టి రూల్స్ గురించి మాట్లాడుతున్నారని,అయితే నిజంగా ఇక్కడ పరిపాలన రూల్స్ ప్రకారం జరుగుతుందో?లేదో? ఒక్కరూ చెప్పడం లేదని ప్రశ్నించారు.ఒక సొసైటీని రద్దు చేసే అధికారం ఈ బోర్డుకు లేదు.ఆ అధికారం కేవలం జనరల్ బాడీకి మాత్రమే ఉంటుంది..కానీ దాదాపు రెండు సంవత్సరాలుగా జనరల్ బాడీ మీటింగ్ పెట్టలేదు.మీటింగ్ పెట్టకుండా ఇళ్లకు వెళ్లి సంతకాలు తీసుకుంటున్నారు" అని ఆరోపించారు.ఏనాడు పాలు పోయ్యని డైరెక్టర్లు ఈ రోజు డైరెక్టర్లు,చైర్మన్లుగా ఎలా కొనసాగుతున్నారని ప్రశ్నించిన భూమా విఖ్యాత్ రెడ్డి,ఒకే ఏడాదిలో ఐదుగురు కో-ఆప్షన్ మెంబర్లుగా ఎలా నియమితులయ్యారని నిలదీశారు.ఇవన్నీ ఏ రూల్స్ ప్రకారం జరుగుతున్నాయి..?" అని ప్రశ్నించారు.ఈ అంశాలపై అలాగే త్రి సభ్య కమిటీ సభ్యులు తన ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వాళ్లు నా ప్రశ్నలకు సమాధానం చెప్తే,నేను కూడా ముత్యాలపాడు సొసైటీ నుంచి ఎలా చైర్మన్‌గా అయ్యానో పూర్తి వివరాలు వెల్లడిస్తా" అని అన్నారు.డిబేట్‌కు తాను పూర్తిగా సిద్ధమని,అందుకే డైరీకి వస్తున్నానని తెలిపారు."నేను ఎక్కడా దాక్కోలేదు,ఇంట్లో కూర్చోలేదు..వీళ్లు చేసే అక్రమాలను తప్పకుండా ప్రశ్నిస్తా..? పోరాడతా..?విజయ డైరీ నా చేతికి వచ్చినా..?రాకపోయినా..? నా పోరాటం మాత్రం కొనసాగుతూనే ఉంటుంది" అని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి స్పష్టం చేశారు.డైరీ త్రి సభ్య కమిటీ ముందు ఈ రోజు హాజరు కావాల్సిన ముత్యాలపాడు సొసైటీ పాలకవర్గ సభ్యులు హాజరు కాకపోవడం, మరోసారి సమావేశం వాయిదా పడటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.పదో తారీకు జరిగే సమావేశంలో ఏం జరుగుతుందన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# జగన్ సర్కారు అక్రమాలను కాగ్ బట్టబయలు చేసింది: యార్లగడ్డ వెంకట్రావు

పల్లె వెలుగు జనవరి 5




నకిలీ బిల్లులు, అనధికార పెన్షన్లతో ఖజానాకు భారీ నష్టం జరిగిందని విమర్శపీపీపీ విధానం, భోగాపురం ఎయిర్‌పోర్టుపై వైసీపీది క్రెడిట్ చోరీ యత్నమని ధ్వజంసీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితోనే రాష్ట్రానికి కంపెనీలు క్యూ కడుతున్నాయని వెల్లడిదేశంలోకి వచ్చిన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం రాష్ట్రానికి గర్వకారణమని ప్రభుత్వ విప్, టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని, ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతోనే ప్రపంచ దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని తెలిపారు.కాగ్ నివేదికతో అక్రమాలు బట్టబయలుగత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై కాగ్ ఇచ్చిన నివేదికను జగన్ ఓసారి చదువుకోవాలని వెంకట్రావు హితవు పలికారు. "సీఎఫ్ఎంఎస్‌లో డూప్లికేట్ బిల్లులను గుర్తించే వ్యవస్థ లేకపోవడంతో 1,41,917 బిల్లులకు అదనంగా రూ.968 కోట్లు చెల్లించారు. ఎలాంటి లిమిట్ చెక్ లేకుండా 2,545 మందికి అనధికారికంగా పెన్షన్లు చెల్లించి రూ.218.15 కోట్ల నష్టం చేకూర్చారు.

# యువగళం స్థూపానికి వినతి పత్రం ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని ఆరు కిలోమీటర్లు పాదయాత్ర





ఆదోని పల్లె వెలుగు జనవరి 5



నిరాహార దీక్ష శిబిరం నుండి ప్రారంభమైన పాదయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు వివిధ సంఘాల నాయకులు ముఖ్యంగా దివ్యాంగుల సాధికారత ఫోరం డి ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు స్తూపం వద్దకు చేరుకుని జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు కమతం వెంకటేష్ మాట్లాడుతూ ఆదోని ప్రాంత సమస్యలను పాదయాత్రలో ప్రత్యక్షంగా చూసిన లోకేష్ ఆదోని జిల్లాను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిమ్మకు నీరేసినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఆదోని జిల్లాగా ప్రకటించకపోవడం అన్యాయమని అన్నారు ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని కోరారు ఆదోని జిల్లాగా కేంద్రంగా ప్రకటిస్తూ తక్షణమే నిర్ణయం తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎంత పెద్ద ఉద్య మానికైనా సిద్ధమని తెలియజేశారు జేఏసీ నాయకులు రఘు రమేష్ కృష్ణమూర్తి అశోక్ నంద రెడ్డి కమతం వెంకటేష్ నూర్ అహ్మద్ కోదండ దస్తగిరి నాయుడు కుక్కునూరు వీరేష్ రామలింగ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం: ఏపీ సీఎం చంద్రబాబు




పల్లె వెలుగు జనవరి 5

తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న చంద్రబాబుకృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణతెలంగాణ సుప్రీంకోర్టుకు వెళ్లిన వేళ సీఎం కీలక వ్యాఖ్యలుఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

మంగళవారం 06-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499



## నంద్యాలలో ఘనంగా అయోధ్య రామమందిరం ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.









**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలో స్థానిక ప్రథమ నంది దేవస్థానం ఆవరణంలో ఏర్పాటు చేసిన భారీ అయోధ్య రామ మందిరం ఎగ్జిబిషన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మంత్రి గారు ఎగ్జిబిషన్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ముఖ్యంగా పిల్లలకు వినోదాన్ని అందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. స్థానిక వ్యాపారులకు కూడా ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. అలాగే ఈ ఎగ్జిబిషన్లో అయోధ్యలో రామ మందిరం ఎలా ఉందో అలా సెట్ ఇక్కడ వేయడం జరిగిందని అక్కడికి వెళ్లలేని వారు ఇక్కడ ఈ నమూనాను చూసి రామ మందిరం ఇలా ఉంటుంది అని నంద్యాల ప్రజలకు పరిచయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు శ్రీను చౌదరి మాట్లాడుతూ ఎగ్జిబిషన్లో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన వినోదం అందిస్తున్నామని ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్ ని తిలకించి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, మిట్నాల రవి, ప్రముఖ పారిశ్రామికవేత రాజారామ్, జైలాన్, బోయ రామకృష్ణ, సాయిరాం, పిట్టల అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన టీచర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ

**ఆదోని పల్లె వెలుగు జనవరి 5**



ఈరోజు ఆదోనిలో గల డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్ ఎంఈఓ భూపాల్ రెడ్డి శ్రీనివాసులు వారి చేతుల మీదుగా బహుజన టీచర్స్ అసోసియేషన్ (బి టి ఏ)నూతన సంవత్సర, డైరీ ని క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. బి టి ఏ క్యాలెండర్ లో మహనీయుల సమాచారం ఉన్నదని ప్రతి ఒక ఉపాధ్యాయునికి ఈ సమాచారం చాలా ఉపయోగపడుతుందని డిప్యూటీ డీఈవో రాజేంద్రప్రసాద్ అన్నారు ఎంఈఓ లు భూపాలురెడ్డి, శ్రీనివాసులు ఇద్దరు కూడా దీనిలో ఉన్న సమాచారం ఉపాధ్యాయులకే కాకుండా సమాజంలో అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు బి టి ఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో నిజాయితీగా పనిచేస్తున్న ఈ సమయంలో ప్రభుత్వం పిల్లలు తక్కువగా ఉన్నారని పాఠశాలలను మూసివేయడం తగదని అన్నారు ప్రభుత్వం గనుక దీని నుంచి వెనుక వెళ్లకపోతే బి టి ఏ నుంచి ఉద్యమం చేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటామన్నారు ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పి పి పి అని మంత్రం జపిస్తుందని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని భాస్కర్ అన్నారు ఇప్పటికే ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధినేతర పనులను చెప్పడంవల్ల బోధన కుంటుపడిందని కాబట్టి ఉపాధ్యాయులకు బోధన తప్ప ఇతర పనులు వద్దని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జయరాం, చంద్రశేఖర్, కేసన్న, రాము, లక్ష్మన్న, రామన్న, మల్లీ, శ్రీనివాసులు, నవీన్ కుమార్, మహిళా ఉపాధ్యాయులు దానమ్మ, రూపా రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా రథోత్సవంలో మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక









**పల్లె వెలుగు జనవరి 5**

ఎమ్మిగనూరు పట్టణంలోని చారిత్రాత్మక తెరుబజారు నందు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా రథోత్సవం అపూర్వ వైభవంతో, ఆధ్యాత్మిక కాంతులతో, భక్తుల హృదయాలను పరవశింపజేస్తూ కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. హర హర మహాదేవడ ఓం నమ శివాయ" నామస్మరణల మధ్య మహారథం సాగిన ప్రతి క్షణం దివ్యానుభూతిని కలిగించింది. ఈ పవిత్ర వేడుకలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ , వైయస్సార్ యువ నాయకులు వై , ధరణి ధర రెడ్డి పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్య ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌఖ్యం, సమృద్ధి కలగాలని, రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మహాదేవుని చరణాల వద్ద ప్రార్థించారు. భక్తి, విశ్వాసం, సంప్రదాయాల సమ్మేళనంగా జరిగిన ఈ మహా రథోత్సవం ఎమ్మిగనూరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే దివ్య ఘట్టంగా మారింది. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి భార్గవ్, ఎమ్మార్వో శ్రీనివాసులు , మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి , సిఐలు ఎస్ఐలు నాగేంద్ర , భీమ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వివిధ ప్రాంతాల నుంచి వైయస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణలో మరో 17 మంది మావోయిస్టులు మాత్రమే ఉన్నారు: డీజీపీ

**పల్లె వెలుగు జనవరి 5**




17 మంది లొంగిపోతే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా నిలుస్తుందని వెల్లడిఅందులో నలుగురు కేంద్ర కమిటీ, ఐదుగురు రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు వెల్లడిఆపరేషన్ కగార్ గడువుకు ముందే తెలంగాణ మావోయిస్టు రహితమవుతుందన్న డీజీపీరాష్ట్రానికి చెందిన మరో 17 మంది మావోయిస్టులు లొంగిపోతే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా నిలుస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన వారు 17 మంది మాత్రమే ఉన్నారని ఆయన వెల్లడించారు. వారిలో కేంద్ర కమిటీలో నలుగురు, రాష్ట్ర కమిటీలో ఐదుగురు, డివిజన్ కమిటీలో ఆరుగురు, అండర్ గ్రౌండ్‌లో ఇద్దరు ఉన్నారని తెలిపారు. ఉన్నారని ఆయన అన్నారు. ఈ 17 మంది మావోయిస్టులపై మొత్తం రూ. 2.25 కోట్ల రివార్డు ఉందని ఆయన చెప్పారు. వారంతా లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. ఆపరేషన్ కగార్ గడువు లోపే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'భారత్ ట్యాక్సీ'కి భలే గిరాకీ రోజుకు 45 వేల మంది కొత్త యూజర్లు!




**పల్లె వెలుగు జనవరి 5**

ఓలా, ఊబర్‌లకు పోటీగా ప్రభుత్వ మద్దతుతో 'భారత్ ట్యాక్సీ' యాప్ వినియోగదారుల నుంచి భారీ స్పందన.. రోజుకు 45 వేల కొత్త రిజిస్ట్రేషన్లుపూర్తి ఛార్జీలు డ్రైవర్లకేనని ప్రకటనసులభమైన బుకింగ్, భద్రతా ఫీచర్లుదేశీయ రైడ్-హెయిలింగ్ మార్కెట్‌లో ఓలా, ఊబర్ వంటి దిగ్గజ సంస్థలకు గట్టిపోటీ ఇచ్చేందుకు ప్రభుత్వ మద్దతుతో కొత్త క్యాబ్ సర్వీస్ యాప్ వచ్చేసింది. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సహకారంతో ప్రారంభమైన 'భారత్ ట్యాక్సీ' యాప్‌కు వినియోగదారుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే ఈ యాప్‌కు భారీ ఆదరణ దక్కుతుండటం విశేషం. గత రెండు రోజులుగా ప్రతిరోజూ సుమారు 40,000 నుంచి 45,000 మంది కొత్త యూజర్లు ఈ యాప్‌లో రిజిస్టర్ చేసుకుంటున్నారని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో తెలిపింది. ఇప్పటికే మొత్తం రిజిస్టర్డ్ కస్టమర్ల సంఖ్య 4 లక్షలు దాటిందని పేర్కొంది. ప్రస్తుతం ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో 9వ స్థానంలో, యాపిల్ యాప్ స్టోర్‌లో 13వ స్థానంలో ట్రెండ్ అవుతోంది. కేంద్ర మంత్రి అమిత్ షా నేతృత్వంలోని 'ఆత్మనిర్భర్ భారత్', 'సహకార్ సే సమృద్ధి' దార్శనికతలో భాగంగా ఈ యాప్‌ను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పోలీస్ వెరిఫైడ్ డ్రైవర్లు, మెరుగైన భద్రతా ఫీచర్లతో ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యమని తెలిపింది. యాప్‌లో అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించడం, సైరన్ మోగించడం వంటి ఫీచర్లు ఉన్నాయి. అయితే, ప్రారంభ దశలో కొన్ని పరిమితులు కూడా కనిపిస్తున్నాయి. ఛార్జీలు ఎప్పుడూ పోటీ యాప్‌ల కంటే తక్కువగా ఉండటం లేదు. కొన్నిసార్లు ఏసీ, నాన్-ఏసీ క్యాబ్‌లకు ఒకే ధర చూపించడం వంటివి యాప్‌ను ఇంకా మెరుగుపరచాల్సి ఉందని సూచిస్తున్నాయి. డ్రైవర్లను ప్రోత్సహించేందుకు, వారి నుంచి ఎలాంటి కమీషన్ వసూలు చేయబోమని, ప్రయాణికులు చెల్లించిన పూర్తి ఛార్జీని వారే ఉంచుకోవచ్చని 'భారత్ ట్యాక్సీ' ప్రకటించింది. భవిష్యత్తులో విమానాశ్రయాలు, ఇతర రవాణా కేంద్రాల్లో ప్రత్యేక పికప్, డ్రాప్ జోన్‌లను ఏర్పాటు చేసేందుకు కూడా ప్రణాళికలు రచిస్తోంది.

## ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యం ఖూనీ: కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం




**పల్లె వెలుగు జనవరి 5**

ఉదయగిరి, రాయదుర్గంలో ఎంపీపీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణవైసీపీ ఎంపీటీసీలపై దాడులు, కిడ్నాప్‌లకు పాల్పడ్డారని విమర్శపోలీసులు టీడీపీకి కీలుబొమ్మలుగా మారారంటూ ధ్వజంరాష్ట్రాన్ని అరాచక రాజ్యంగా మార్చారంటూ కూటమి ప్రభుత్వంపై ఫైర్‌వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్, కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాధారణ ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎన్నికలను బలప్రదర్శన వేదికగా మార్చారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఉదయగిరి, రాయదుర్గం నియోజకవర్గాల్లో జరిగిన ఎంపీపీ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలను ఉదాహరిస్తూ, కూటమి ప్రభుత్వ దురహంకారాన్ని, ప్రమాదకర స్వభావాన్ని ఈ పరిణామాలు బట్టబయలు చేస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు మండలంలో ఎంపీపీ ఎన్నికలో ఓటు వేసేందుకు వెళుతున్న తమ పార్టీ ఎంపీటీసీలను నడిరోడ్డుపై అడ్డగించి, దాడులకు పాల్పడ్డారని జగన్ ఆరోపించారు. "ఈ దాడిలో ఒక మహిళా ఎంపీటీసీ తీవ్రంగా గాయపడ్డారు. ఒక సభ్యుడిని కిడ్నాప్ చేశారు. మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటన్నింటి వెనుక ఉన్న ఏకైక ఉద్దేశం, వారు ఓటు వేయకుండా అడ్డుకోవడమే. భయాందోళనలు సృష్టించి, బలప్రయోగంతో వారి ఓటు హక్కును కాలరాయడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని పాతేయడానికి పథకం ప్రకారం ప్రయత్నించారు" అని జగన్ వివరించారు. ఈ అప్రజాస్వామిక చర్యల సమయంలో పోలీసులు టీడీపీకి కీలుబొమ్మల్లా వ్యవహరిస్తూ, అధికార పార్టీకి మద్దతు పలికారని ఆయన విమర్శించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 06-01-2026

# టారిఫ్‌లతో రూ.49.8 లక్షల కోట్లు ఆర్జించాం: ట్రంప్ ప్రకటన

పల్లె వెలుగు జనవరి 5

టారిఫ్‌ల ద్వారా 600 బిలియన్ డాలర్ల




ఆదాయం వచ్చిందన్న ట్రంప్‌దేశం ఆర్థికంగా, భద్రతాపరంగా బలపడిందని వెల్లడిభారత ఉత్పత్తులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన అమెరికాఅమెరికాపై ఆధారపడకుండా ఎగుమతులను విస్తరిస్తున్న భారత్‌టారిఫ్‌లను అమెరికా తగ్గించే అవకాశం లేదని నిపుణుల అంచనాఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం టారిఫ్‌ల విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. టారిఫ్‌ల (సుంకాలు) ద్వారా తమ దేశానికి 600 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయం వచ్చిందని, త్వరలో మరిన్ని నిధులు రానున్నాయని ఆయన ప్రకటించారు. భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ. 49. 8 లక్షల కోట్లు. ఈ విధానం వల్ల దేశం ఆర్థికంగా బలపడటమే కాకుండా, జాతీయ భద్రత కూడా మెరుగుపడిందని ట్రంప్ వాదించారు. సుప్రీంకోర్టులో రానున్న కీలక తీర్పు నేపథ్యంలో మీడియా ఈ అంశాన్ని తక్కువ చేసి చూపుతోందని ఆయన ఆరోపించారు.తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ఆయన ఒక పోస్ట్ చేశారు. "మేం టారిఫ్‌ల ద్వారా 600 బిలియన్ డాలర్లకు పైగా వసూలు చేశాం. కానీ ఫేక్ న్యూస్ మీడియా దీని గురించి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు. ఎందుకంటే వారు మన దేశాన్ని ద్వేషిస్తారు, అగౌరవపరుస్తారు. సుప్రీంకోర్టులో రానున్న అత్యంత కీలకమైన టారిఫ్‌ల నిర్ణయాన్ని ప్రభావితం చేయడానికే మీడియా ఇలా చేస్తోంది" అని ట్రంప్ ఆరోపించారు. టారిఫ్‌ల వల్లే అమెరికా మునుపెన్నడూ లేనంతగా ఆర్థికంగా, జాతీయ భద్రతాపరంగా బలంగా ఉందని, ప్రపంచంలో గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2025 జనవరిలో అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రంప్, ఆయన బృందం టారిఫ్‌లను జాతీయ భద్రత, విదేశాంగ విధాన సాధనంగా ఉపయోగించడం ప్రారంభించడం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రపంచంలోని పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై భారీ సుంకాలు విధించారు. ముఖ్యంగా భారత ఉత్పత్తులపై 50 శాతం టారిఫ్ విధించారు.ఈ నేపథ్యంలో భారత్ తన ఎగుమతుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోందని 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పత్రిక ఒక కథనంలో పేర్కొంది. అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర దేశాలకు ఎగుమతులను విస్తరించేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోందని, ఈ విధానం రానున్న రోజుల్లో మరింత వేగవంతం కానుందని ఆ కథనం హైలైట్ చేసింది.

# శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా మహా రథోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి











ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 5

భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. లక్షలాది భక్తులు హాజరైన ఈ రథోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగింది. ప్రత్యేక ఆకర్షణగా డ్రోన్ ద్వారా పుష్పవర్షం కురిపించగా, భక్తులు పరవశించి స్వామివారి నామస్మరణతో జాతర ప్రాంగణం మార్మోగింది.రథోత్సవం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి భక్తులు, ప్రజలతో కలిసి స్వామివారి కృపతో అందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ జాతర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మమేకమై, శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆశీస్సులతో ఎమ్మిగనూరు మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మంత్రాలయం ఇంచార్జ్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు క్రీడలకు క్రేజ్ పెరిగింది బీవీ టోర్నమెంట్ విజేత కేజియన్ 11 లైన్స్ జట్టు











ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 5

ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ క్రీడలకు భారతదేశంలో మన వైపు చూసే విధంగా క్రేజ్ పెరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర బీవీ క్రికెట్ డోర్నమెంట్ సోమవారం ముగిసింది. 45 రోజులపాటు జరిగిన టోర్నమెంట్ నేడు ఫైనల్ కు చేరుకున్న జట్లు తలపడ్డాయి. ఈ టోర్నమెంట్ లో ఫైనల్ కు కేజీఎన్ లెవెన్ లయన్స్ వర్సెస్ స్టార్ కేర్ హాస్పిటల్ జట్లు చేరుకున్నాయి. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మొదటగా బ్యాటింగ్ కు దిగిన కేజీఎన్ జట్టు 10 ఓవర్లకు గాను 81 పరుగులు చేసింది. రెండో బ్యాటింగ్ కు దిగిన స్టార్ కేర్ హాస్పిటల్ జట్టు 10 ఓవర్లకు 75 చేసి ఓటమి పాలైంది. దీంతో కేజీఎన్ జట్టు 5 పరుగుల తేడాతో బీవీ టోర్నమెంట్ విజేత నిలిచింది. ఈ మేరకు గెలుపొందిన కేజీఎన్ జట్టుకు రూ. 2 లక్షల నగదుతో పాటు విజేత కప్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా అందించారు. అలాగే రన్నర్ గా నిలిచిన స్టార్ కేర్ హాస్పిటల్ జట్టుకు రూ. 1 లక్ష నగదుతో పాటు షీల్డ్ ను అందించారు. 2013లో ప్రారంభించిన ఈ టోర్నమెంట్ దిని దిన అభివృద్ధి చెంది దేశం వరకు వెళ్లిందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



తదితరులు పాల్గొన్నారు.

# అనసూయపై సీనియర్ నటి రాశి పరోక్షంగా ఫైర్!




పల్లె వెలుగు జనవరి 5

శివాజీ వ్యాఖ్యల విషయంలో రాశి ఎంట్రీశివాజీ వ్యాఖ్యల్లో కొన్ని పదాలు మాత్రమే తప్పుగా వచ్చాయన్న రాశిదానికి ఆయన క్షమాపణలు కూడా చెప్పారని వ్యాఖ్యటాలీవుడ్‌లో మరోసారి ఓ పెద్ద వివాదం దుమారం రేపుతోంది. సీనియర్ నటుడు శివాజీ ఓ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మహిళల వస్త్రధారణపై చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. తెలంగాణ మహిళా కమిషన్ కూడా ఆయనకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచింది. ఈ కామెంట్స్‌పై నటి అనసూయ భరద్వాజ్ తీవ్రంగా స్పందించి, మహిళలకు సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇలాంటి మాటలు సమాజంలో తప్పుడు సందేశం ఇస్తాయని ఘాటుగా కౌంటర్ ఇచ్చింది. చిన్మయి వంటి మరికొందరు కూడా శివాజీపై ధ్వజమెత్తారు. అయితే కొందరు శివాజీకి సపోర్ట్ చేస్తూ, ఆయన మాటల్లో తప్పేమీ లేదని, సమాజంలో డ్రెస్ సెన్స్ గురించి మాట్లాడడం సహజమని వాదిస్తున్నారు. ఈ వివాదంలోకి ఇప్పుడు సీనియర్ నటి రాశి కూడా ఎంట్రీ ఇచ్చారు. రాశి మాట్లాడుతూ, శివాజీ తనకు చాలా ఏళ్లుగా తెలుసు, ఆయన చేసిన కామెంట్స్ పూర్తిగా తప్పు కాదు కానీ కొన్ని పదాలు మాత్రం తప్పుగా వచ్చాయని, అందుకు ఆయన సారీ కూడా చెప్పారని అన్నారు.

# సీఎం చంద్రబాబును కలవనున్న ధోనీ కారణం ఇదేనా




పల్లె వెలుగు జనవరి 5

ఈ నెల 9న అమరావతికి రానున్న ఎంఎస్ ధోనిముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యే అవకాశంఏపీలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుపై చర్చించనున్నట్లు సమాచారంయువ క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంభారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, 'కెప్టెన్ కూల్'గా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న మహేంద్ర సింగ్ ధోని ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నాడు. ఈ నెల 9వ తేదీన ఆయన రాజధాని అమరావతికి రానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో ధోని ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి, యువ ప్రతిభను వెలికితీయడం వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఒక ఆధునిక క్రికెట్ అకాడమీని ఏపీలో ఏర్పాటు చేసే విషయంపై వీరిద్దరి మధ్య సంప్రదింపులు జరిగే అవకాశం ఉంది.భారత జట్టుకు కెప్టెన్‌గా ధోని అందించిన సేవలు అమోఘం. అతడి నాయకత్వంలోనే భారత్ 2007 టీ20, 2011 వన్డే ప్రపంచకప్‌లతో పాటు 2013 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. మూడు ఐసీసీ ట్రోఫీలు సాధించిన ఏకైక కెప్టెన్‌గా రికార్డు సృష్టించిన ధోని, తన అనుభవంతో యువతకు మార్గనిర్దేశం చేయగలడని క్రీడా వర్గాలు భావిస్తున్నాయి. ధోని వంటి దిగ్గజ క్రీడాకారుడి మార్గదర్శకత్వంలో అకాడమీ ఏర్పాటైతే ఆంధ్రా క్రికెట్‌కు కొత్త ఊపు వస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.ఇప్పటికే భారత మాజీ క్రికెటర్, బీసీసీఐ మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ కోచింగ్ అకాడమీ నెలకొల్పుతున్న సంగతి తెలిసిందే.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com